# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 140 పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం- 26 - మే - 2025


తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల్లో

## భారీ వర్షాలు..!




- గత నాలుగైదు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.
- అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమవుతున్నారు.
- మరో నాలుగు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

హైదరాబాద్ : గత నాలుగైదు రోజుల నుంచి తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమవుతున్నారు. వరి ధాన్యం తడిసి ముద్దైపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మరో నాలుగు రోజుల పాటు తెలంగాణలో

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో

## కేటీఆర్ కీలక సమావేశం

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ
- ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ప్రత్యేక సమావేశం
- కవిత లేఖ, వ్యాఖ్యలపై చర్చించినట్లు సమాచారం
- జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాలపైనా మంతనాలు
- ఈ నెల 28న కేటీఆర్ అమెరికా పర్యటన




హైదరాబాద్ :బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన కేటీఆర్, ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు, రాబోయే కార్యక్రమాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల ఎమ్మెల్సీ కవిత, తన తండ్రి కేసీఆర్‌కు రాసిన అంతర్గత లేఖ బయటకు రావడం, ఆ తర్వాత ఆమె మీడియా సమావేశంలో "కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి" అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లోనూ, రాజకీయంగానూ తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ లేఖ, కవిత వ్యాఖ్యలు, తదనంతర పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ ను కేటీఆర్ కలవడం ప్రాధాన్యంత సంతరించుకుంది. పార్టీలోని ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ కార్యాచరణపై

మన్‌కీ బాత్ ద్వారా ప్రధాని మోదీ

## దేశ ప్రజలతో మమేకమవుతున్నారు




- గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగించడంపై మహిళలకు శిక్షణ ఇచ్చామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు.
- ఘటనలో 26మంది అమాయకులైన మన పర్యాటకులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.
- ప్రపంచంలో ఇలాంటి కార్యక్రమం ఎవరూ చేపట్టలేదని అన్నారు.

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్‌కీ బాత్ ద్వారా ప్రజలకు చాలా అంశాలపై అవగాహన కల్పిస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలో ఇలాంటి కార్యక్రమం ఎవరూ చేపట్టలేదని అన్నారు. ప్రధాని మోదీ ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని చెప్పారు.

భారత్ వృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా ఏపీ..

## సీఎం చంద్రబాబు




వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి అన్ని రాష్ట్రాలు కలిసిరావాలని పిలుపునిచ్చారు.

అమరావతి : భారత్ వృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా ఆంధ్రప్రదేశ్ ఉండనుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నీతి ఆయోగ్ సమావేశం అనంతరం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఎన్డీయే కూటమి రాష్ట్రల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంతో పని చేస్తున్నామని చెప్పారు. 2047-వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి అన్ని రాష్ట్రాలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. డేటా మేరకు భారతదేశం 2028 నాటికి 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని జోస్యం చెప్పారు. ప్రధాని మోడీ దార్శనిక నాయకత్వంలో ప్రపంచంలోనే దేశం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా

## మారిన భారత్

### మోదీ నాయకత్వాన్ని కొనియాడిన పవన్



- మోదీ దార్శనికత వల్లే భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందిన్న పవన్
- వికసిత్ భారత్-2047 వైపు వెళ్లేందుకు ఇదో ముఖ్యమైన అడుగని 'ఎక్స్'లో వెల్లడి
- "గత దశాబ్ద కాలంగా ఎన్డీయే సుపరిపాలనతో భారత్ అనేక రంగాల్లో వృద్ధి సాధించింది.

ఢిల్లీ: ప్రపంచంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినట్లు నీతిఆయోగ్ ప్రకటించడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

"మన్ కీ బాత్" లో తెలుగు రాష్ట్రాల అంశాలను

## ప్రస్తావించిన ప్రధాని మోడీ..

- "డ్రోన్ టెక్నాలజీ"ని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడంలో ఈ పరిణామం ఒక గొప్ప ముందడుగు.
- "11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం" ఈ ఏడాది జూన్ 21 న విశాఖపట్నంలో జరగనున్న
- 'డ్రోన్ దీదీలు' తెలంగాణలో వ్యవసాయంలో పెను మార్పులు తీసుకొస్తున్నారని వెల్లడించారు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగ ఆంధ్ర' అనే ప్రత్యేక ప్రచారం




ఢిల్లీ: "మన్ కీ బాత్" లో తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీ ప్రస్తావించారు. "డ్రోన్ దీదీలు" తెలంగాణలో వ్యవసాయంలో పెను మార్పులు తీసుకొస్తున్నారని వెల్లడించారు. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా మహిళలు డ్రోన్లతో వ్యవసాయం చేయడాన్ని మోడీ ప్రశంసించారు. "గ్రామీణ మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగా శిక్షణ పొందారు. పండ్ల తోటలకు పురుగుమందులు, శీల్డార పిచికారీ కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారు. సాంప్రదాయ పద్ధతులకంటే వేగంగా, సమర్థవంతంగా పురుగుమందులను పిచికారీ చేయవచ్చు. నీటిని, మందుల వినియోగాన్ని 30-40 శాతం వరకు తగ్గించవచ్చు. మహిళల ఆత్మవిశ్వాసం, స్వావలంబన పెరిగింది. "డ్రోన్ టెక్నాలజీ"ని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లడంలో ఈ పరిణామం ఒక గొప్ప ముందడుగు. కేంద్ర ప్రభుత్వం 'డ్రోన్స్ ఫర్ అగ్రికల్చర్' పథకం కింద

బంగాళాఖాతంలో అల్పపీడనం..

## ఏపీలో భారీ వర్షాలు




- ఈసారి నైరుతి రుతుపవనాలు త్వరగా ఏపీలోకి ప్రవేశిస్తుండటంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.
- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.
- మరో 24 గంటల్లో రాయలసీమను రుతుపవనాలు చేరుకోనున్నాయి.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఎండలతో పాటు వేడిగాడ్పులతో

ప్రధాని మోదీ సారథ్యంలో

## దూసుకెళ్తున్న భారత్


- ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం
- స్వర్ణాంధ్ర వికసిత్ భారత్ 2047 పై సీఎం చంద్రబాబు నాయుడు బ్లూ ప్రింట్‌ను ప్రదర్శించారు.
- ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు.




అమరావతి, మే 25: దర్శనికుడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 4.2 ట్రిలియన్ డాలర్లతో భారత్.. ప్రపంచంలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. తద్వారా జపాన్ ఆర్థిక వ్యవస్థను భారత్ దాటిందన్నారు. ఇక ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) నివేదికల ప్రకారం.. 2028 నాటికి జర్మనీ ఆర్థిక వ్యవస్థను భారత్ దాటుతుందని తెలిపారు. దీంతో నాటికి భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. ఇలాంటి తరుణంలో అన్ని రాష్ట్రాలు వికసిత్ భారత 2047 లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశం ఆ వైపు పయనిస్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ గ్రోత్ ఇంజన్‌లా

ఆ విద్యార్థుల వివరాలు

## నాకు కావాలి: ట్రంప్




- హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై ట్రంప్ తీవ్ర విమర్శలు
- 31% మంది విదేశీయులే, ఆర్థికంగా ప్రయోజనం లేదన్న ట్రంప్
- విదేశీ విద్యార్థుల వివరాలివ్వట్లేదని హార్వర్డ్‌పై ఆరోపణ
- ప్రభుత్వ నిర్ణయాన్ని నిలిపివేసిన అమెరికా కోర్టు
- ప్రభుత్వ చర్య రాజ్యాంగ విరుద్ధమన్న హార్వర్డ్ విశ్వవిద్యాలయం

ఢిల్లీ: వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విదేశీ విద్యార్థుల విషయంలో తమ ప్రభుత్వం తీసుకున్న వైఖరిని ఆయన గట్టిగా సమర్థించుకున్నారు. హార్వర్డ్‌లో దాదాపు మూడో వంతు మంది విదేశీ విద్యార్థులేనని, వారి వల్ల విశ్వవిద్యాలయానికి ఆర్థికంగా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆరోపించారు.

# ప్రధాని మోదీ సారథ్యంలో దూసుకెళ్తున్న భారత్

మొదటి పేజి తరువాయి

స్వర్ణాంధ్ర 2047 సాధనకు కృషి చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం శనివారం న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో స్వర్ణాంధ్ర వికసిత్ భారత్ 2047 పై సీఎం చంద్రబాబు నాయుడు బ్లూ ప్రింట్‌ను ప్రదర్శించారు. ఈ బ్లూ ప్రింట్‌పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో కేటీఆర్ కీలక సమావేశం

మొదటి పేజి తరువాయి

వీరిద్దరూ సమీక్షించుకున్నట్లు సమాచారం. మరోవైపు, జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పార్టీ ఆధ్వర్యంలో ఏ విధంగా నిర్వహించాలనే దానిపై కూడా వీరి మధ్య చర్చలు జరిగాయని తెలుస్తోంది. కాగా, కేటీఆర్ ఈ నెల 28వ తేదీన అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. జూన్ 1న అక్కడ నిర్వహించే ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ నేపథ్యంలో, అమెరికా పర్యటనకు ముందే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన పార్టీ కార్యక్రమాలపై ఒక స్పష్టమైన కార్యాచరణను రూపొందించేందుకే కేసీఆర్‌తో కేటీఆర్ చర్చించినట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి.

## “మన్ కీ బాత్” లో తెలుగు రాష్ట్రాల అంశాలను ప్రస్తావించిన ప్రధాని మోడీ..

మొదటి పేజి తరువాయి

మహిళా సమూహాలకు రాయితీతో డ్రోన్లు అందిస్తోంది. శిక్షణా కేంద్రాలు, “డ్రోన్ లైసెన్సింగ్” సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయి.” అని మోడీ వెల్లడించారు. ఈ మహిళలను “స్కై వారియర్స్”గా మోడీ సంబోధించారు.

### 12 ఏళ్లుగా ప్రేమలో ఉంటే, ఐశ్వర్యా రాయ్‌ని ఎందుకు పెళ్లి చేసుకున్నావ్..

అనంతరం ఏపీ గురించి మాట్లాడారు. “11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం” ఈ ఏడాది జూన్ 21 న విశాఖపట్నంలో జరగనున్న వేడుక గురించి ప్రస్తావించారు. విశాఖపట్నంలో జరిగే “అంతర్జాతీయ యోగా దినోత్సవం” కార్యక్రమంలో మోడీ హాజరవుతున్నట్లు తెలిపారు. విశాఖపట్నం ప్రకృతి సౌందర్యానికి ప్రసిద్ధి అని మోడీ కొనియాడారు. విశాఖ పరిసరాల్లో యోగా చేయడం అనుభూతిని మరింత గొప్పగా చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ‘యోగ ఆంధ్ర’ అనే ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజేయడం, ప్రతి గ్రామానికి, పాఠశాలకు యోగా సాధన పరిచయం చేయడం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో 10 లక్షల మందికి పైగా యోగా అభ్యాసకులు పాల్గొనబోతున్నాట్లు వెల్లడించారు. ప్రత్యేక శిబిరాలు, స్కూల్ యోగా ప్రోగ్రామ్‌లు, మెగా ఈవెంట్‌లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఏపీలో భారీ వర్షాలు

మొదటి పేజి తరువాయి

ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమయంలో వాతావరణ శాఖ పండుగలాంటి వార్త తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో ఏపీలో 3 రోజుల పాటు భారీ వర్షాలు కురవనున్నాయి. తీరం వెంట గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయనున్నాయి. పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే ఏపీలో నైరుతి రుతుపవనాలు సోమవారం ప్రవేశించనున్నాయి. మరో 24 గంటల్లో రాయలసీమను రుతుపవనాలు చేరుకోనున్నాయి. ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ మొదటి వారంలో ఏపీలోకి ప్రవేశించే రుతుపవనాలు ఈ సారి త్వరగా రాష్ట్రానికి రానున్నాయి. సాధారణంగా రుతుపవనాలు జూన్ 1వ తేదీ నాటికి కేరళ తీరాన్ని చేరుకుంటాయి. కానీ ఈ సారి మే 24నే రుతుపవనాలు ప్రారంభమయ్యాయి. ఈ రుతుపవనాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక, మిజోరాం, తదితర రాష్ట్రాలను తాకి ఆంధ్రప్రదేశ్ వైపు కదలనున్నాయి. రుతుపవనాల రాకతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నం కానున్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఆ విద్యార్థుల వివరాలు నాకు కావాలి: ట్రంప్

అంతేకాకుండా, ఆ విద్యార్థులు వస్తున్న కొన్ని దేశాలు అమెరికాకు మిత్రదేశాలు కాకపోవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశాలపై ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ట్రూత్ సోషల్’లో ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. “హార్వర్డ్‌లో దాదాపు 31 శాతం మంది విద్యార్థులు విదేశీయులేనని, వారి విద్య కోసం ఆయా దేశాలు, కొన్ని సందర్భాల్లో అమెరికాకు ఏమాత్రం స్నేహపూర్వకంగా లేని దేశాలు కూడా ఒక్క పైసా చెల్లించడం లేదని, భవిష్యత్తులో చెల్లించే ఉద్దేశం కూడా వాటికి లేదని హార్వర్డ్ ఎందుకు చెప్పడం లేదు? ఈ విషయం మాకెవరూ చెప్పలేదు!” అని ట్రంప్ ప్రశ్నించారు. విశ్వవిద్యాలయానికి అమెరికా ప్రభుత్వం బిలియన్ల కొద్దీ డాలర్ల నిధులు సమకూరుస్తున్నప్పటికీ, విదేశీ విద్యార్థుల గురించి అడిగిన సమాచారం ఇవ్వడంలో హార్వర్డ్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ట్రంప్ విమర్శించారు. “ఆ విదేశీ విద్యార్థులు ఎవరో తెలుసుకోవాలనుకుంటున్నాం. ఇది సహేతుకమైన కోరిక, ఎందుకంటే మేము హార్వర్డ్‌కు బిలియన్ల డాలర్లు ఇస్తున్నాం. కానీ హార్వర్డ్ ఆ వివరాలు వెల్లడించడం లేదు. మాకు ఆ విద్యార్థుల పేర్లు, వారు ఏ దేశాలకు చెందినవారో తెలియాలి. హార్వర్డ్ వద్ద 52 మిలియన్ డాలర్లు ఉన్నాయి, వాటిని వాడుకోండి. అంతేగానీ, ఫెడరల్ ప్రభుత్వం మీకు నిధులు మంజూరు చేయాలని అడగడం మానండి!” అంటూ ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. కాగా, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుకు హార్వర్డ్‌కు ఉన్న అధికారాన్ని ఉపసంహరించుకోవాలని ట్రంప్ యంత్రాంగం చేసిన ప్రయత్నాన్ని శుక్రవారం ఒక అమెరికా కోర్టు నిలిపివేసింది. విద్యావిధానాలను ట్రంప్ విధానాలకు అనుగుణంగా మార్చాలన్న వైట్‌హౌస్ ప్రయత్నాలకు ఇది అడ్డంకిగా మారింది.

## తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాలు..!

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 26న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళ, బుధవారాల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలో.మీ. వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. 29న రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## మన్‌కీ బాత్ ద్వారా ప్రధాని మోదీ దేశ ప్రజలతో మమేకమవుతున్నారు



ప్రతినెలా చివరి ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలతో మమేకమవుతున్నారని తెలిపారు. మన్‌కీ బాత్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ సనత్‌నగర్‌లోని లింగయ్య నగర్‌లో స్థానికులతో కలసి కిషన్‌రెడ్డి ఈ కార్యక్రమం వీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో డ్రోన్లు వినియోగించడంపై మహిళలకు శిక్షణ ఇచ్చామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. వారు వ్యవసాయానికి సంబంధించిన వివిధ పనుల కోసం డ్రోన్లను వినియోగిస్తున్నారని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గాంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు జరిపిన ఘటనలో 26మంది అమాయకులైన మన పర్యాటకులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మన సైనికులు పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు జరిపి నాశనం చేశారని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉగ్ర దాడులను సమర్థంగా ఎదుర్కోవడంలో మన సైనికులు ముందున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు ప్రధాని మోదీ ఇవాళ(ఆదివారం) జరిగిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో తెలంగాణలోని డ్రోన్‌దీదీలను ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లాలో మహిళలు డ్రోన్లతో వ్యవసాయం చేస్తున్నారని వివరించారు. గ్రామీణ మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగా శిక్షణ తీసుకున్నారని చెప్పారు. పండ్ల తోటలపై పురుగు మందులు వాడటానికి డ్రోన్లను వినియోగించారని తెలిపారు. ఈ క్రమంలో డ్రోన్ దీదీలను స్కైవారియర్స్‌గా ప్రధాని మోదీ అభివర్ణించారు.

# నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిన భారత్

మొదటి పేజి తరువాయి



ఈ చారిత్రక విజయం ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వానికి, ఎన్డీయే ప్రభుత్వ ప్రగతిశీల పాలనకు నిదర్శనమని పవన్ కొనియాడారు. “గత దశాబ్ద కాలంగా ఎన్డీయే సుపరిపాలనతో భారత్ అనేక రంగాల్లో వృద్ధి సాధించింది. ఇది కేవలం ఆర్థిక విజయం మాత్రమే కాదు. ప్రపంచంలో నవభారత్‌కు పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తోంది. 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు, వికసిత్ భారత్-2047 వైపు నడిచేందుకు ఇది ఓ ముఖ్యమైన అడుగు” అని పవన్ కల్యాణ్ ‘ఎక్స్’లో పేర్కొన్నారు. అయితే ప్రపంచంలో జపాన్‌ను అధిగమించి భారత్ 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం వెల్లడించిన విషయం తెలిసిందే.

దేశ స్థూల దేశీయోత్పత్తి 4 ట్రిలియన్ డాలర్లకు చేరుకోవడంతో అమెరికా, చైనా, జర్మనీ తర్వాత స్థానంలో నిలిచిందన్నారు. 10వ నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రపంచ అస్థిరత, సవాళ్ల నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా కొనసాగుతూ ఒక మార్గదర్శిగా నిలుస్తోందని పేర్కొన్నారు. పెట్టుబడులకు గమ్యస్థానంగా దేశం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుండటంతో ఈ ఘనత సాధ్యమైందన్నారు. 3 ఏళ్లలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనున్నామని వెల్లడించారు.

# మలేషియా ఏజెంట్ మీద మన్ను వడ..!



ఆ మలేషియా ఏజెంట్ మీద మన్నువడా.. అన్ని నమ్ముకొని వోయినందుకు నా బతుకు పెనం మీంచి పొయ్యిల వడ్డట్టయ్యింది. పొయ్యంటే మతికొచ్చింది, మలేషియాలోని మలాక సిటీనే నా ఇలాక. అక్కడ అల్యూమినియం కంపెనీల పన్జేసెటోన్ని. నేను పొయ్యి కింద మంటవెడ్తనే పైన అల్యూమినియం కరిగి నీళ్ల లెక్క అయ్యేది. పొయ్యి నుంచి అచ్చే శెకకు నేన్గూడ మాడి మసయ్యేటోన్ని. ఆ కంపెనీలనే బువ్వ దిని, ఆ కంపెనీలనే నిద్రవోయేటోన్ని. పొద్దుగాల్ల పోవుడు, పొయ్యిల కొర్కాసులు ఎగదోసుడు, పొద్దూకి రూంకు వచ్చి ఇంత సల్లవడి నడుమాల్సుడు. రోజిదే పని.ఎప్పట్లెక్కనే ఆ రోజు గూడ అదే పనికి వొయిన. మజ్జాన్నం మూడు గొడ్తున్నది. అక్కడి సీఐడీ పోలీసులట, మా కంపెనీల దొంగలు వడ్డట్టే ఉర్కచ్చిర్రు. ఏ మన కోసం గా పోలీసులెందుకస్తరని నా పని నేన్జేసుకుంటున్న. ఖతం రానే అచ్చిర్రు నా దగ్గరికి పోలీసులు. ‘గురిజాల రాజేశ్వర్ నువ్వేనా’ అని మలయి భాషలడిగిర్రు. ‘నేనే’ అన్జెప్పిన. అంతే..‘పోదాం పా’ టేషన్‌కు అని నన్ను వట్కపోయిర్రి. నేనేం దొంగతనం జెయ్యలె, లేకుంటే మలేషియా మనిషిని మర్డర్ జెయ్యలె. మరె, పోలీసులు నన్నెందుకు వట్కపోయిర్రో తెలుసా..? దొంగ వీసా మీద అక్కడ బతుకుతున్ననట. ఆ విషయం అప్పటిదాన్క నాగ్గూడ తెల్వదు. ఏజెంటును నమ్ముకొని డబ్బు వేల రూపాలు ఆయన శేతిల వెడ్తే ఈ పనికి కుదిరిపిచ్చిండు. నేనేం జెప్పినా పోలీసులు ఇన్లేదు. వాళ్లనుకున్న పన్జేసిర్రు. ఆ రోజు నాత్రంతా పోలీస్టేషన్లనే పండుకున్న గనీ నిద్రవడితే ఒట్టు. నా పెండ్లాం సత్తవ్వ, కొడుకు వినయ్, బిడ్డ మానసలే గుర్తురావట్టిర్రు. ‘మన కొడుక్కు పానం మంచిగలేదు, డాక్టర్లు ఆప్రేషన్ జేస్తనే మంచిదంటున్నరు’, ‘డాక్టర్లకన్న మనకెక్కువ ఎరుకనా? నేన్ పైసల్ పంపిస్తా, నువ్వేం రందివడకు. ముందుగాల్ల వాన్నైతె దావకాన్ల షరీక్ జెయ్యి’మని అదేరోజు పొద్దున ఫోన్ల సత్తవ్వతోని జెప్పిన ముచ్చట యాదికొచ్చి కండ్ల పొంటి నీళ్లు వట వటా రాలవట్టినయి. నాత్రంత నిలవడ్డ కన్ను నిలవడ్డట్టే ఉన్నయి గని నిద్ర మాత్రం వట్టలె. కతం, తెల్లారనే తెల్లారె.. అరెస్టయిన ముచ్చట ఒక్కపారి ఫోన్జేసి చెప్తే మంచిగుండని పానం ఇంటిమొకాన గుంజింది. కనీ, మనకు ఫోన్ ఇచ్చేటోళ్లెవ్వల్లేరాయె! ఇంతల, దేవునిలెక్క రానే అచ్చిండు ఓ పెద్ద మనిషి. ఆ పెద్దాయన ఫోన్లకెల్లి వినయ్‌కి ఫోన్జేసిన. ‘నాన్న.. ఇగొ, ఇప్పుడే ఆప్రేషన్ రూంలకు వోతున్న’ అని నా అరెస్టు ముచ్చట చెప్పకముందే వాడు, వాని గురించి చెప్పవట్టిండు. పోరడు బెంగటీలదిక్క అని ‘ఏం గాదు బిడ్డ, ధైర్నంగుండు, ఫోన్ అమ్మకియ్యి’మన్న. ఫోన్దీసుకున్న సత్తవ్వకు.. ‘నేను ఫోన్జేత్తలేనని రందివెట్టుకోకు, పోరగాండ్లు జాగర్త’ అని నేను అరెస్టయిన ముచ్చట జెప్పిన. ఆ ఫోన్లనే ఏడ్వవట్టింది సత్తవ్వ. ‘ఎహ్హె ఊకో.. ఏం గాదు, ఎందుకేడుస్తున్నవ్’ అని ధైర్నం జెప్పంగనే పోలీసాయన అచ్చి ఫోన్ గుంజుకున్నడు. తీస్కపోయి లాకప్లేసిండు. మలేషియాల కేసు ఫైలయ్యేదాన్క లాకప్‌లేస్తరు. కేసు ఫైలయినంక జైలుకు పంపుతరు. లాకప్ నుంచి కోర్టుకు, కోర్టు నుంచి లాకప్‌కు పోలీసులు పదిహేడు రోజులు తిప్పిర్రు. ఒక లాకప్‌ల ఎనిమిది మంది ఉంటరు. లాకప్ మొత్తం శిమ్మశీకటి, ఒగని భాష ఒగనికి రాదు. పదిహేడు రోజుల తర్వాత కేసు ఫైలైంది. మమ్మల్ని ఇడ్శిపెడ్తదనుకున్న కోర్టు జైలుకు పంపింది. అమ్మో%ా% అసొంటి కట్టం పగోనిగ్గూడ రావద్దు. ఆ జైలు ఎట్లుంటదంటే..? కోళ్ల ఫారం కన్న అటీనముంటది. శిమ్మశీకటి, గొర్లను గదా ఏసినట్టు ఒక్క ఫారంల ఎనభై మందినేసిర్రు. తిండీ, గిండీ అన్ని అన్లనే. నీళ్ల లెక్క ఉండే సాస్‌తోని రోజుకు రెండు పూటల బువ్వ సగం కడుపుకే వెట్టిర్రు. అన్ల కొంచెం ఎక్కువ బలమున్నోడు పళ్లెం గుంజుకొని తిన్నా మనం జేసేదేం ఉండదు. నేనొక్కన్నే గాదు, మొత్తం ఆరుగురం, ఆర్నెళ్లు ఆ జైల్లనే గడిపినం. ఐదుగురం నిర్మల్ జిల్లా కడెం మండలం లింగాపూరోళ్లమైతే, పక్కూరు ఒకతనిది. నెల.. రెణ్నెళ్లు.. మూణ్నెళ్లు%ా% చూసీ చూసీ మా ఇంటి ఆడోళ్ల కండ్లు కాయలు గాసినట్టున్నయి. ఊరి లీడర్లను వట్టుకొని రాష్ట్రంల ఉన్న కాంగ్రెస్ పార్టీ, సంటర్ల ఉన్న బీజేపీ నాయకుల సుట్టు తిరిగీ తిరిగీ కాళ్ల చెప్పులనరిగినయట గనీ, వాళ్ల కండ్లల్ల నీళ్లు మాత్రం కారుడాగలె. కాంగ్రెస్ మంత్రి సీతక్క, బీజేపీ ఎంపీ గోడం నగేశ్‌ల దగ్గరికి వొయి దరఖాస్తులు వెట్టుకుంటే, ఆ వార్త అన్ని పేపర్లల్ల అచ్చిందట గనీ, మేం మాత్రం మా ఇంటికి రాలె, మావోళ్లు మా కండ్లకు కనవడలె. ఇగ మా ఆడోళ్లకు వశపడక కేటీఆర్ సారైతనే మమ్మల్ని ఇంటికి తీస్కొస్తడని నమ్మి భూక్యా జాన్సన్ నాయక్ సార్ దగ్గర్కి వోయిర్రట. నాయక్ సార్ వీళ్లను కేటీఆర్ దగ్గర్కి తీస్కవోతే.. ‘మీవోళ్లను తెలంగాణకు తీస్కచ్చే బాధ్యత నాది’ అని కేటీఆర్ సార్ ఇమ్మతిచ్చిండట. ఆర్నెళ్లు జైల్ల గడిపినందుకో, ఏమో నా ఆరోగ్యం మొత్తం కరాబైంది. ఓ రోజు పొద్దున్నుంచి వెడితే మజ్జాన్నం దాన్క ఒగ కక్కుడు గాదు. బీపీ 190 దాకా వెర్గింది. మా పనైపోయింది. ఇగ సచ్చుడే గావచ్చు. మమ్మల్ని మావోళ్లకన్న సూపెడుతరో, సూపెట్టరో అని రోజు కుమిలి కుమిలిపోతున్నం. ఇంతల.. 2025 మార్చి 5వ తారీఖు నాడు మలేషియా జైల్ల ఉన్న మా దగ్గర్కి జాన్సన్ నాయక్ సారొచ్చిండు. ఆయనను సూడంగనే మా ఆరుగురికి దుక్కమాగలె. ఏడ్సుకుంటచ్చి అమాంతం ఆయన కాళ్ల మీద వడ్డం. ‘రాజేశ్వరన్నా.. గిదేం పనే. మీరు గిట్లేడుస్తరా? మనకు కేటీఆర్ సారున్నడు. మిమ్మల్ని తెలంగాణకు తీస్కరమ్మని ఆయనే నన్ను మీ దగ్గర్కి తోలిండు’ అని చెప్పవట్టిండు. పాపం నాయక్ సార్ మా కోసం మలేషియాకు నాలుగు మాట్ల అచ్చిండట. ఎవ్వల్ని కల్సిర్రో, ఎంత కర్సు వెట్టుకున్నరో మాకేం తెల్వదు. మేం మాత్రం 2025, ఏప్రిల్ 17 నాడు జైల్లకెల్లి బైటికచ్చినం. 2025, మే 21 నాత్రి రెండు గంటలకు శంషాబాద్ ఏర్పోర్టుకు శేరుకున్నం. ఆ నాత్రి హొటల్ల పండుకున్నం. సీన్ కట్‌జేస్తే.. మజ్జాన్నం ఒంటిగంట కొడుతున్నది. మా కారొచ్చి సక్కగ నందినగర్‌ల ఆగింది. మేం దిగంగనే నా పెండ్లాం పిల్లలొచ్చి మీదవడి ఒక్కటే ఏడ్సుడు. అందరం గల్సి కేటీఆర్ సార్ దగ్గర్కి వోయి రెండుజేతులా దండం బెట్టినం. కేటీఆర్ సార్ మమ్మల్ని గుండెలకత్తుకున్నడు. మా అవ్వతోడు జెప్తున్నా%ా% మేం బతికి మళ్ల బట్టకడుతమని మాత్రం అనుకోలె. మాకు పునర్జన్మనిచ్చింది మాత్రం కేటీఆర్ సారే. అదే 2025, మే 21నాడు నాత్రి అందరికందరం ఇంటికి చేరుకున్నం.

# కల్వకుంట్ల కవిత సూచనలు శాస్త్రీయమైనవి, ఆలోచింపజేసేవి, ఆచరణీయమైనవి.



### కల్వకుంట్ల కవిత సూచనలు శాస్త్రీయమైనవి, ఆలోచింపజేసేవి, ఆచరణీయమైనవి.

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ప్రియ తనయ, ఎమ్మెల్సీ కవిత అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతం కావడం పెద్ద చర్చనీయాంశం అయ్యింది. ఆ లేఖాస్త్రంలో సంధించిన ప్రశ్నలు మాత్రం కండ్లలో కలకలాంటివి. నిజానికి ఇవి బాధ కలిగించినా, కంటిలోని మలినాలను తొలగించి కళ్లు శుభ్రం చేస్తాయి. కవిత తండ్రికి ప్రేమతో రాసిన లేఖలో ఉన్న ప్రశ్నలు కూడా దరిదాపుగా అలాంటివే. తండ్రి మీద ప్రేమతో డియర్ డాడీ! అని సంబోధిస్తూనే అనుకూల, ప్రతికూల అంశాలను లోతుగా తడమడంలో వెనకాడలేదు.

### ఉగ్రదాడుల్లో 20 వేల మంది భారతీయులు మృతి.. ఐరాసలో భారత ప్రతినిధి స్పష్టం

ఇటీవల ఆ పార్టీ రజతోత్సవం వేదిక మీద పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ప్రసంగం పైనే తన ఫోకస్ పెట్టారు. నాణానికి బొమ్మ, బొరుసు ఎలాగో నాయకత్వానికి అనుకూల, అననుకూల అం శాలేమిటో కూడా తేల్చి చెప్పడం భేషుగ్గా ఉన్నది. ప్రాంతీయ పార్టీలలో అధినాయకత్వానికి ఇలా చెప్పే స్వేచ్ఛ చాలా తక్కు వగా ఉంటుంది. పార్టీ అధ్యక్షుడి కూతురైనందువల్ల ఈ సాహసం చేయగలిగారు.. ఇది మరెవరి వల్లా అయ్యే పని కాదే మో? తమ పార్టీ లుకలుకలతో కుప్పకూలి పోకూడదనే రాజ కీయ పరిణితితో కవిత ఈ విధంగా లేఖ రాసినట్టు అర్థం అవుతుంది.

### దేశ రహస్యాలు అమ్మడం.. దేశ భద్రతకు ప్రమాదకరం!

### ప్రజాస్వామ్యం కొరవడిందంటూ..

ఇప్పటికిప్పుడు బీఆర్ఎస్ పార్టీలో అంత ప్రమాదకర పరిస్థితులు లేకపోయినా, అంతర్గత ప్రజాస్వామ్యం అయితే లేదనే విషయాన్ని చర్చకు తెచ్చారు. అధినాయకుడు కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం, మామూలు నాయకులను కూడా కలవకపోవడం, ఎన్నికల సందర్భంగా, బహిరంగ సభ సమయంలో మాత్రమే ప్రజల్లోకి రావడం, పాత కాపులకే మళ్లీ అధికారాలు కట్టబెట్టడం, వారిపై ఉన్న వ్యతిరేకతను పరిగణలోకి తీసుకోకపోవడం సరైనది కాదన్నది కవిత చేసిన సూచనలలో ప్రధానమైనది. గత ఎన్నికల సమయంలో సిట్టింగులకే బీఫామ్‌లు ఇవ్వడంతో తీవ్ర వ్యతిరేకత ఉన్న స్థానాలు కోల్పోవలసి వచ్చింది. ఈ కారణంగా అధికారమే కోల్పోవలసి వచ్చింది. కొత్త నాయకత్వం పార్టీకి అందకుండా పోయింది. నిరంతరం పాతా కొత్త కలయికలతోనే ముందుకు సాగడం వల్ల సుదీర్ఘకాలం పార్టీని అధికార అందలం వైపు నడపడం, నిలబెట్టడం సాధ్యమవుతుంది. విపరీతమైన జన సమీకరణ చేసి కూడా కొన్ని అంశాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా వదిలి పెట్టడం వల్ల ప్రజలలోకి సరైన సందేశం వెళ్లలేదని కవిత గుర్తు చేశారు.

### అజ్ఞానాన్ని తరిమిన విజ్ఞాన సారథి ఇలాగే కొనసాగితే భవిష్యత్ కష్టమంటూ..

దళితులకు రిజర్వేషన్లు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై, బీసీ కోటా పెంపు తదితర అంశాలపై స్పష్టత ఇవ్వకపోవడం సరికాదనే భావనను కవిత వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ని దునుమాడిన చోట, కేంద్రంలోని బీజేపీపై సరైన విమర్శలు చేయకపోవడం తప్పుడు సంకేతాలు ఇచ్చింది. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు ఉందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారానికి ఇది బలాన్ని ఇచ్చిందని నొక్కి వక్కాణించారు. సరైన రాజకీయ వైఖరి ప్రకటించని కారణంగానే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగోలా నెట్టుకొచ్చినా, పార్లమెంటు ఎన్నికలకు వచ్చేసరికి పార్టీ పూర్తిగా చతికిలపడి పోయిందన్నది నిష్ఠుర సత్యం. వీటిలో వేటినీ సరి చేసుకోకుండా ఇలాగే కొనసాగితే భవి ష్యత్తు ఎన్నికలు కూడా ఇబ్బందులు కలిగిస్తాయి అన్నారు. రాబోయే కాలంలో ఎన్నికలను ఎదుర్కోవడం అంత ఆషామాషీ కాదని తేల్చి చెప్పారు. పార్టీ మొత్తం తానై నడుపుతున్న కేసీఆర్, ద్వితీయ శ్రేణి నాయకత్వంపై ఫోకస్ చేయకపోవడం వల్ల, ప్రత్యర్థి రాజకీయ పార్టీల తీరును ఎండ కట్టడంలో విఫలమవుతామన్న ఆమె సలహా పాటించదగ్గదే కాదు, అమలు చేయవలసింది కూడా.

### కార్మికులుగా గుర్తించకపోతే కోల్పోయే ప్రయోజనాలు.. సభ విజయవంతమైనప్పటికీ..

పార్టీ అధ్యక్షుడి ప్రసంగంపై విమర్శలకే పరిమితం కాకుండా ప్రసంగంలోని గొప్పతనాన్ని కూడా కవిత హుందాగా వివరించారు. కగార్ వ్యతిరేక నినాదం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ అయిందని మెప్పించే ప్రయత్నం, పహెల్గాం ఘటనపై మౌనం, రాష్ట్ర ప్రభుత్వ నేత పేరు రాకుండా మాట్లాడటం భేషుగ్గా ఉందని మెచ్చుకున్నారు. అయితే కేసీఆర్ ప్రసంగంలో ఉండే ఛలోక్తులు, వ్యంగ్యాలు, ప్రత్యర్థులపై వేసే చురకలు తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా సభ ఘనంగా జరగడం, భారీగా జనం తరలి రావడం చూస్తుంటే పార్టీకి జనంలో ఉన్న ఆదరణ ఇంకా ఏమాత్రం తగ్గలేదని స్పష్టమవుతుందని వివరించారు. అయితే శాసనమండలి సభ్యురాలిగా ఇంతటి వివరణతో కూడిన లేఖ రాయడం కానీ, సూచనలు చేయడం కానీ ఒక ప్రాంతీయ పార్టీలో సాధ్యం కాదు. కూతు రుగా అయితేనేమి, ఒక మహిళగా ఆ పార్టీలో డైనమిక్ లీడర్‌గా ఫోకస్ కావడం వల్ల తను ఈ సూచన చేయగలిగి ఉండవచ్చు. పార్టీ అధిష్టానానికి ఆత్మ విమర్శ చేసుకునే అవకాశాన్ని గుర్తు చేశారు..

### ఆమె సలహాలు పాటించదగ్గవే!

పార్టీని విజయపథంలో నడపాలంటే, అధికార అందలం చేజిక్కించుకోవాలంటే అధ్యక్షుడు నాయకత్వానికి, కార్యకర్తలకూ ఎప్పటికప్పుడు తగు సలహాలు ఇస్తూ, అప్రమత్తులను చేస్తూ సమన్వయంతో ముందుకు సాగాల్సి ఉంటుంది. పార్టీ పనితీరుపై నిరంతర పర్యవేక్షణ, సరైన శిక్షణలతోనే ఇది సాధ్యం. అందుకుగాను క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు నిర్మాణాలను బలోపేతం చేసుకోగలగాలి. గతంలో తాము చేసిన ప్రజోపయోగమైన పనులను ప్రజలకు నిరంతరం గుర్తు చేస్తుండాలి. ప్రత్యర్థుల బలహీనతలను, తప్పులను ఎప్పటికప్పుడు ఎండగట్టగలగాలి. ప్రత్యర్థి రాజకీయ పార్టీలను, వైఖరులను, పాలన లోపాలను వివరిస్తూ బలహీనపరచగల యం త్రాంగాన్ని తయారు చేసుకోవాలి. ఏ రాజకీయ పార్టీ బలోపేతానికైనా పనికివచ్చే, ఉపయోగపడే అంశాలివి. ఈ విషయాలన్నింటినీ కవిత చాలా సున్నితంగా తట్టి చూపారు. కేసీఆర్‌ని తన తండ్రి గానే కాక, పార్టీ అధ్యక్షులుగా భావించి ఆమె చేసిన సూచనలు శాస్త్రీయమైనవి. ఆలోచింపదగినవి. ఆచరించదగినవి.

# సంపాదకీయం

## ముగిసిన యుద్ధం, మిగిలిన ప్రశ్నలు

'మన తోబుట్టువుల, కుమార్తెల సిందూరాన్ని తుడిచివేసిన పర్యవసానమేమిటో నేడు ప్రతి ఉగ్రవాదికి, ప్రతి ఉగ్రవాద సంస్థకు తెలిసివచ్చింది. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక పేరు కాదు, కోట్లాది భారతీయుల మనోభావాలకు ప్రతిబింబం'... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం రాత్రి జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలోని మాటలవి. భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఆపరేషన్ సిందూర్‌లో ఒక విరామం మాత్రమేనని దేశ ప్రజలు విశ్వసించేలా చేసేందుకు ఆయన ప్రయత్నించారు. మోదీ స్వాభావిక వాక్చాతుర్యం, శ్రోతలను సమ్మగ్ధం చేసే మాటకారితనం ఆ ప్రసంగంలో బాగా కనిపించాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న పాకిస్థాన్‌కు భారీ నష్టాన్ని కలిగించడంలో ఆపరేషన్ సిందూర్ సఫలమయిందని మోదీ అన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ ప్రాతిపదికన కొత్త లక్ష్మణ రేఖలు నిర్దేశిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వంతో చర్చలు ఉగ్రవాదం, ఆక్రమిత కశ్మీర్‌పైన మాత్రమే జరుగుతాయని ప్రధానమంత్రి ప్రకటించారు. ఇస్లామాబాద్ పాలకులు అణ్వస్త్రాల బూచిని చూపుతూ పాల్పడుతున్న బ్లాక్ మెయిల్‌కు భారత్ బెదరదు, జడవదు అని, మళ్లీ రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తే కఠినంగా ప్రతిస్పందించేందుకు భారత సైన్యం సదా యుద్ధ సన్నద్ధమై ఉందని నరేంద్రమోదీ హెచ్చరించారు. ఒకపక్క, ఇక్కడ, ఇలా, భారత రాజకీయాల శక్తిమంతుడు తాను పాకిస్థాన్‌ను కాళ్ళబేరానికి రప్పించాకనే కాల్పుల విరమణ జరిగిందంటూ టీవీలో ప్రసంగిస్తుండగానే అక్కడ వేలమైళ్ళ దూరంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ కథనానికి వరుస తూట్లుపొడిచాడు. తాను, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో తీవ్ర ప్రయత్నాలు చేసి దక్షిణ ఆసియాలోని రెండు అణ్వస్త్ర రాజ్యాలను కాల్పుల విరమణకు ఒప్పించామని ట్రంప్ పేర్కొన్నారు. ప్రపంచ మీడియా పతాక శీర్షికల్లో ఉండేందుకు మోదీ కంటే ఎక్కువగా ట్రంప్ ఆరాటపడడం గత కొద్ది రోజుల్లో ఇది మూడోసారి. కాల్పుల విరమణకు అంగీకరించినట్టు భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాలు ప్రకటించకముందే ట్రంప్ ఆ విషయాన్ని తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో వెల్లడించారు. మరి కొద్ది గంటల్లోనే, భారత్, పాకిస్థాన్‌లకు నచ్చచెప్పేందుకు అమెరికా ప్రభుత్వం రాత్రికి రాత్రి చేసిన ప్రయత్నాల గురించి సవివరంగా ట్వీట్ చేశారు. కశ్మీర్ వివాదాన్ని పరిష్కరించేందుకు తాను మధ్యవర్తిత్వం నెరపుతానని కూడా ఆయన ప్రతిపాదించారు. మే 12న వైట్ హౌజ్‌లో మీడియా రోజువారీ గోష్ఠిలో ట్రంప్ ఆశువుగా చేసిన వ్యాఖ్యలు ఇంటా బయటా అసాధారణ వ్యక్తిలా వ్యవహరించే ప్రధాని మోదీని చిన్నబుచ్చేవిగా ఉన్నాయి. భారత్, పాకిస్థాన్‌లతో వాణిజ్య సంబంధాలను పూర్తిగా నిలిపివేస్తామని ఉభయ దేశాల ప్రధానమంత్రులకు గద్దించి చెప్పడం ద్వారా ఈ ఘర్షణ నుంచి విరమించుకునేలా చేశామని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇలా ట్రంప్ తనను వెంటాడడం కొనసాగుతుండడంతో సర్వత్రా తనకు ప్రచారాన్ని, ప్రాధాన్యాన్ని పొందడంలో అనితరసాధ్యుడైన మోదీ, ఇప్పుడు ఆ విషయంలో ఇబ్బందుల్లో పడ్డారు! భారత్ పాకిస్థాన్‌ల మధ్య సైనిక ఘర్షణలు తమ ప్రయత్నాల వల్లనే నిలిచిపోయానని అమెరికా ఘనంగా చెప్పుకున్న అంశాన్ని, కశ్మీర్ వివాదాన్ని పరిష్కరించేందుకు తాను మధ్యవర్తిత్వం నెరపుతానన్న ట్రంప్ ప్రతిపాదనను ప్రధాని మోదీ తన ప్రసంగంలో మాట మాత్రంగానైనా స్పృశించకుండా యథావిధిగా తన ఉద్వేగపూరితమైన ప్రసంగంలో ప్రజలను ముంచెత్తారు. పాకిస్థాన్ నాయకులు తమ ప్రసంగాల్లో అమెరికా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలుపగా, అమెరికా ఉనికిని భారత్ కనీసమాత్రంగానైనా అంగీకరించలేదు. భారతీయ ఆడపడుచుల నుదుటి 'సిందూరం'ను ఉగ్రవాదులు తుడిచేశారని మోదీ తన ప్రసంగంలో పదే పదే ప్రస్తావించడం ద్వారా ప్రజల్లో భావోద్వేగాలను పురిగొల్పారు. అమెరికా వ్యాఖ్యలు, వాటిపై నరేంద్ర మోదీ మౌనం వహించడం ప్రతిపక్షాలకు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించేందుకు వీలు కల్పించింది. ప్రధానమంత్రిని 'విశ్వగురు'గా ఆరాధిస్తున్న భారతీయ జనతా పార్టీ శ్రేణులను ఈ పరిణామం కలవరపరుస్తోంది. మోదీ తన విదేశీ పర్యటనలలోను లేదా భారత్ పర్యటనకు వచ్చిన అంతర్జాతీయ నాయకులను ప్రేమపూర్వకంగా ఆలింగనం చేసుకోవడం లేదా అభినందనపూర్వకంగా వారి వెన్నుచరచడం పరిపాటి. అలాంటిది ఇప్పుడు ట్రంప్ ఆయన్ను, పాకిస్థాన్ ప్రధానమంత్రిని సమరీతిలో గౌరవించడం, ఇరువురినీ ఒకే నాణేనికి బొమ్మా బొరుసులాగా పేర్కొనడం ద్వారా మోదీని తీవ్ర ఇబ్బందికి లోను చేశారు. ట్రంప్ తీరుతో మోదీ ప్రతిష్ఠ దెబ్బతిన్నది. విధేయ మీడియా, సామాజిక మాధ్యమాల శ్రేణులు ఎంతగా ప్రయత్నించినప్పటికీ జరిగిన నష్టాన్ని భర్తీచేయడం అసాధ్యంగా ఉన్నది. ఆకస్మికంగా, అనూహ్యంగా అమలు జరిగిన కాల్పుల విరమణను యుద్ధోన్మాదులు హర్షించలేకపోయారు. యుద్ధం చుట్టూ బీజేపీ నిర్మిస్తూవచ్చిన దేశభక్తియుత, ఉద్వేగపూరిత వాతావరణాన్ని ఒక్కసారిగా ఛిద్రంచేసిన నిర్ణయమది. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే అవకాశం వ్యర్థమయిందని వారి బాధ. ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా తీవ్రమయ్యేందుకు వారు ఎంతగా ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదు. పహల్గాం ఊచకోతలకు ప్రతీకారంగా భారత్, పాకిస్థాన్‌ల మధ్య రగుల్కొనే సైనిక ఘర్షణల గురించి ఈ యుద్ధోన్మాదులు అసాధారణ ఊహలు చేశారు. భారత సైనిక దళాలు పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకుంటాయని, బంగ్లాదేశ్‌ను విముక్తం చేసినట్లుగానే బలూచిస్థాన్‌ను పాకిస్థాన్ శృంఖలాల నుంచి విడిపిస్తాయని వారు ఆశించారు. కానీ, ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌కు భారీ నష్టాలు వాటిల్లాయని నిరూపించే గట్టి సాక్ష్యాధారాలు ఏవీ ప్రజల దృష్టికి రాలేదు. పైగా పాకిస్థాన్‌ను చావుదెబ్బకొట్టే అవకాశం వచ్చినా కూడా, అంతలోగానే అమెరికా ఒత్తిడికి మోదీ ప్రభుత్వం లొంగిపోయి కాల్పుల విరమణకు అంగీకరించిందనే అభిప్రాయం

# సుప్రీం'కు న్యాయ మీమాంస




శాసనసభలు ఆమోదించి పంపే బిల్లులపై రాష్ట్రపతి లేదా గవర్నర్లు నిర్దిష్ట కాలవ్యవధిలో నిర్ణ యాన్ని ప్రకటించాలనీ, లేనట్టయితే వాటిని ఆమోదించినట్టుగా భావించవచ్చని గత నెలలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మరోసారి కోర్టు మెట్లెక్కింది. ఈ తీర్పుపై కేంద్రప్రభుత్వం తాజాగా రాష్ట్రపతి ద్వారా సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని కోరింది. నిజానికి, ఆ తీర్పు ఇటీవల రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. సాక్షాత్తూ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ దానిపై విరుచుకు పడ్డారు. 'ఈమధ్య ఒక తీర్పు ఏకంగా రాష్ట్రపతికే ఆదేశాలు జారీచేసింది. జడ్జీలే సూపర్ పార్లమెంటుగా వ్యవహరిస్తు న్నారు. ప్రజాస్వామ్య శక్తులే లక్ష్యంగా దాడి జరుగుతోంది' అంటూ విమర్శించారు. కీలకాంశాలపై రాజ్యాంగ న్యాయస్థానాలు వెలువరించే అసాధారణ తీర్పులు ఒక్కోసారి అసాధారణ పరిణా మాలకు దారి తీస్తాయి. తమ శాసనసభ ఆమోదించి పంపిన బిల్లుల్ని గవర్నర్ ఆర్.ఎన్. రవి ఎటూ తేల్చకుండా దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచుతున్నారని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన వ్యాజ్యంలో జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ఇద్దరు న్యాయ మూర్తుల ధర్మాసనం ఈ సంచలన తీర్పు వెలువరించింది. అసెంబ్లీలు ఆమోదించి పంపిన బిల్లులు నెలల తరబడి, ఏళ్ల తరబడి గవర్నర్ల వద్ద పెండింగ్‌లో వుండిపోవటం తమిళనాడు సమస్య మాత్రమే కాదు... విపక్షాల ఏలుబడిలో వున్న కొన్ని ఇతర ప్రభుత్వాల పరిస్థితి సైతం ఇలాగేవుంది. భిన్న సందర్భాల్లో సుప్రీంకోర్టు పలు ఆదేశాలు జారీ చేస్తూనే వచ్చింది. విస్తృత ప్రజా ప్రయోజనాలు ఇమిడివున్న అంశాల్లో వివరణ కోరడానికీ లేదా సందేహ నివృత్తికీ, రాష్ట్రాలమధ్య తలెత్తే వివాదాల్లో అభిప్రాయం కోరడానికీ 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్' రూపంలో కేంద్రప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానం ముందు వ్యాజ్యం దాఖలు చేస్తుంది. రాజ్యాంగంలోని 143(1) అధికరణ కింద వున్న ఈ అధికారాన్ని అరుదైన సందర్భాల్లో మాత్రమే కేంద్రం వినియోగించుకుంటుంది. ఈ తీర్పుద్వారా సుప్రీంకోర్టు తన అధికార పరిధిని దాటిందన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఈ నివేదనలో 14 ప్రశ్నలు లేవనెత్తారు. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులు తమ పరిశీలన కొచ్చినప్పుడు రాష్ట్రపతి లేదా గవర్నర్లు ఏం చేయాలో రాజ్యాంగంలోని 200, 201 అధికరణలు నిర్దేశిస్తున్నాయి. వాటిననుసరించి బిల్లుల్ని ఆమోదించే లేదా తోసిపుచ్చే అధికారం వుంటుంది. 200 అధికరణ ప్రకారం బిల్లు గవర్నర్ పరిశీలనకొచ్చినప్పుడు 'సాధ్యమైనంత త్వరగా' దానిపై అభిప్రా యాన్ని ప్రకటించాలంటున్నది. దాన్ని నిరాకరించాక తిరిగి అదే రూపంలో రెండోసారి బిల్లు వచ్చిన ప్పుడు గవర్నర్ తన ఆమోదాన్ని పెండింగ్‌లో వుంచరాదని చెబుతోంది. రెండోసారి వచ్చిన బిల్లును గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపినపక్షంలో ఏం చేయాలో 201 అధికరణ సూచిస్తోంది. ఆమో దానికి లేదా తిరస్కారానికీ అందులో నిర్దిష్టమైన వ్యవధిని సూచించటం లేదన్నది 'ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్' ప్రస్తావిస్తోంది. అలాంటప్పుడు గవర్నర్లయినా, రాష్ట్రపతైనా మూణ్ణెల్లలోగా బిల్లులపై తమ నిర్ణయం ప్రకటించాలని, లేనట్టయితే వాటిని ఆమోదించినట్టే భావించాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తుందని ప్రశ్నిస్తోంది. పైగా ఇలాంటి ఆదేశాలు రాజ్యాంగ ధర్మాసనం ఇవ్వాలి తప్ప ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఇవ్వొచ్చునా అనే సందేహాన్నీ వ్యక్తం చేసింది. మన రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగాన్ని ఒక దార్శనిక పత్రంగా రూపొందించారు తప్ప మనల్ని మనం ఎలా పరిపాలించుకోవాలో... దేన్ని ఏవిధంగా ఆచరించాలో సూచించే నిబంధనల పత్రంగా తయారుచేయలేదు. కనుకనే ఆచరణలో ఎదురయ్యే సమస్యల్ని దృష్టిలో వుంచుకుని దానికి భాష్యం చెప్పుకోవటం, సవరించుకోవటం తప్పటం లేదు. మన కార్యనిర్వాహక వ్యవస్థ ఈ 75 ఏళ్ల ప్రస్థానంలో రాజ్యాంగానికి వందకుపైగా సవరణలు తీసుకురావాల్సి వచ్చిందంటేనే ఆసంగతి తెలుస్తోంది. ఇక సర్వోన్నత న్యాయస్థానం భిన్న సందర్భాల్లో వెలువరించిన తీర్పుల ద్వారా వివిధ అధికరణల విస్తృతిని పెంచింది. వీటన్నిటికీ రాజ్యాంగస్ఫూర్తే గీటురాయి. మన దేశంలో పటి ష్ఠమైన సహకార సమాఖ్య వ్యవస్థ ఉండాలని రాజ్యాంగం ఆశించింది. కేంద్ర ప్రతినిధులుగా రాష్ట్రాల్లో గవర్నర్లు ఏం చేయాలో, రాష్ట్రపతి ఎలా వ్యవహరించాలో రాజ్యాంగంలోని అధికరణలు చెబుతున్నాయి. తమ ఆచరణ దేశంలో సహకార సమాఖ్య వ్యవస్థ పరిఢవిల్లాలని చెప్పే రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉంటున్నదో లేదో పరిశీలించుకోవాల్సిన అవసరం గవర్నర్లకుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయ్యే ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ఒక చర్యకు ఉపక్రమించినప్పుడు దాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవటం ఏ రకంగా సబబవుతుంది?ఇందువల్ల కేవలం ఒక రాజకీయపక్షం ఆధ్వర్యంలోని ప్రభుత్వాన్ని పనిచేయకుండా నిరోధించటం మాత్రమే కాదు... ప్రజలిచ్చిన రాజకీయ అధికారాన్ని గుర్తించ నిరాకరించటం కూడా! ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా రాజ్యాంగ పరిధిని దాటి, మందబలంతో దేశ భద్రతకు ముప్పు కలిగించే నిర్ణయాలు తీసుకుంటే వాటిని ఆపడాన్ని ఎవరూ ప్రశ్నించరు. కానీ ప్రజాహితం, వారి సంక్షేమం, భద్రత కోరి చేసే బిల్లుల్ని కూడా పెండింగ్‌లో వుంచటం ఏం సబబు? గవర్నర్లు తమవద్దకొచ్చే బిల్లుల్ని అకార ణంగా పెండింగ్‌లో వుంచటం సారాంశంలో రాజకీయ సమస్య. కనీసం దీన్ని గవర్నర్లవరకూ పరి మితం చేసి రాష్ట్రపతి ప్రమేయాన్ని నివారించి వుంటే బాగుండేది. కానీ రాష్ట్రపతి దగ్గర సైతం బిల్లులు పెండింగ్‌లో పడటం వల్ల సమస్య మరింత జటిలమైంది. తాజా నివేదనను పరిశీలించబోయే రాజ్యాంగ ధర్మాసనం ఈ విషయంలో ఏం చెబుతుందో వేచిచూడాలి.

# లొసుగుల ఊబిలో..



భారత్- పాకిస్థాన్ మధ్య ఇటీవల జరిగిన పరిణామాలు యావత్ ప్రపంచం మన వైపు చూసేలా చేశాయి. ఆపరేషన్ సిందూర్ వల్ల భారత ఆర్మీ పరాక్రమాన్ని, మన ఆయుధ సంపత్తిని చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. అదే సమయంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) రూ.8,400 కోట్ల నిధులు ఇవ్వడం విస్మయానికి గురిచేసింది. ఐఎంఎఫ్ విధానాలు కొన్ని దేశాల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నాయి. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఐఎంఎఫ్ విధిస్తున్న ఆర్థిక కట్టుబాట్లు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీసేలా ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. పశ్చిమ దేశాల ఐడియాలజీతో ఐఎంఎఫ్ పని చేస్తున్నదనే ఆరోపణలు వస్తున్నాయి. ఋణ భారంతో బాధపడుతున్న దేశాలకు ఖర్చులు తగ్గించే దిశగానే ఐఎంఎఫ్ సలహాలు ఉంటాయి. దీని వల్ల సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వాలు తగ్గించాల్సి వస్తున్నది. ఇది ప్రజల జీవన ప్రమాణాలపై ప్రభావం చూపుతున్నది. శ్రీలంక, అర్జెంటీనా వంటి దేశాల్లో ఇది స్పష్టంగా కనిపించింది. కొన్ని దేశాలకు ఆర్థిక సంస్థలు ఇస్తున్న రుణాల్లో సింహభాగం ఉగ్రవాద సంస్థలకు వెళు తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) అనే సంస్థ గతంలో హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఉగ్రవాద చర్యలను కట్టడి చేయాలని ప్రపంచ దేశాలు తీవ్రంగా ప్రయత్నిస్తుంటే ఐఎంఎఫ్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తాజాగా భారీగా నిధులు సమకూర్చడం ఆ సంస్థ ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ప్రపంచీకరణ తర్వాత బ్రెజిల్, భారత్, జర్మనీ, జపాన్, చైనా లాంటి దేశాలు అమెరికాతో ఆర్థికంగా పోటీ పడుతున్నాయి. ఈ తరుణంలో ఐఎంఎఫ్ రుణాలపై ఎవరూ ఆధారపడటం లేదు. కొన్ని మిత్ర దేశాలు కలిసి ఐఎంఎఫ్‌కు పోటీగా ఆర్థిక సంస్థలను నెలకొల్పుతున్నాయి. బ్రిక్స్ బ్యాంకు ఆసియాలోని దేశాలతో పాటు ఇతర దేశాలకు రుణాలు ఇస్తున్నది. ఐఎంఎఫ్ లాంటి సంస్థలకు దీటుగా ఏఐఐబీ, బ్రిక్స్ బ్యాంకులు పనిచేస్తున్నాయి. ఐఎంఎఫ్ తాజా చర్యల నేపథ్యంలో భారతదేశం తన అంతర్జాతీయ విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అమెరికా ద్వంద్వ వైఖరి, చైనా దూకుడు, పాక్ ఉగ్రవాద ప్రోత్సాహం నేపథ్యంలో భారత్ ఆర్థికంగా పుంజుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగా దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలి. తద్వారా అమెరికాపై ఆధారపడాల్సిన ఆవశ్యకత తగ్గుతుంది. అదే సమయంలో పశ్చిమ దేశాల విషయంలో తటస్థ వైఖరిని పాటించాలి. ఆర్థిక నిపుణుల సూచనల మేరకు విదేశాంగ విధానాన్ని మనకు లాభం చేకూర్చే విధంగా రూపొందించుకోవాలి.

# ఒకే దేశం.. రెండు ఆపరేషన్లు



పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను మట్టుబెట్టాలన్న లక్ష్యంతో మొదలైన ఆపరేషన్ సిందూర్ నాలుగు రోజుల తర్వాత ఇరుదేశాల కాల్పుల విరమణతో ముగిసింది. కానీ, భారతదేశంలో మావోయిస్టులుగా మారిన మన దేశ పౌరులను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం మొదలుపెట్టిన 'ఆపరేషన్ కగార్' మాత్రం ఇంకా ముగియలేదు. దండకారణ్యం నేటికీ నెత్తురోడుతూనే ఉన్నది. దీన్ని ఆపవచ్చు, ఆపాలి కూడా. వరంగల్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్షలాది మంది ప్రజల సమక్షంలో ఇదే మాట చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలమందితో బయల్దేరి వెళ్తుండగా హుజూరాబాద్‌ప్రాంతంలో వలంటీర్ల సాయంతో ఆగిపోయిన వాహనాలను క్లియర్ చేస్తున్న క్రమంలో కొంతమంది మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు నన్ను కలిశారు. 'మీరు మమ్మల్ని నాడు రక్షించకపోతే మేమెప్పుడో కనుమరుగయ్యేవాళ్లం. నేడిలా ఉండే వాళ్లం కాద'ని ఎంతో ఉద్వేగంతో చెప్పారు. వీరు.. రెండు దశాబ్దాల కిందట నేను కరీంనగర్ ఎస్పీగా పనిచేస్తున్న కాలంలో హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రాంతంలో తలపెట్టిన పరివర్తన సదస్సుల వల్ల మిలిటెంట్ కార్యకలాపాలు మానేసి ఆయుధాలు, అడవిని వీడి జనజీవన స్రవంతిలో కలిసినవారే. నాడు ఎల్కతుర్తి, హుస్నాబాద్, సైదాపూర్, కోహెడ, చిగురుమామిడి, ఇల్లంతకుంట జమ్మికుంట ప్రాంతాలకు చెందిన అనేకమంది సాయుధులైన నక్సలైట్ల కుటుంబాలను నేను స్వయంగా కలిశాను. ప్రభుత్వ ప్రోత్సాహంతో వారిని జనజీవన స్రవంతిలో కలిపేలా, రక్తపా తం జరగకుండా పలు కార్యక్రమాలను నాడు చేప ట్టాం. వారితో చర్చించి, వారి సమస్యలను అర్థం చేసుకొని, వారికి అవసరమయ్యే సహకారాన్ని అందించి, ఒప్పించి తమంతట తామే లొంగిపోయేలా ఎలా కృషి చేశామో నాటి రోజులు నా కండ్లముందు మెదిలాయి. సరిగ్గా 22 ఏండ్ల తర్వాత ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగిస్తూ.. 'ఆపరేషన్ కగార్' పేరుతో జరుగుతు న్న హింసను ఆపాలని, మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలని ప్రకటించడం నిజంగా చరిత్రాత్మకం. కర్రెగుట్టలో గత నెల రోజులుగా కేంద్రం చేస్తున్న ఆపరేషన్ కగార్ మన దేశ పౌరులపై మన కేంద్ర ప్రభుత్వమే ప్రకటించిన యుద్ధం. దేశంలో ప్రజాస్వామికవాదులు, హక్కుల నేతలు, మేధావులు, బుద్ధిజీవులు, ప్రతిపక్ష నాయకులు కూడా ఆపరేషన్ కగార్‌ను వ్యతిరేకిస్తున్నారు. అయినా కేంద్రం పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయాలను అమలుచేస్తూ అడవిలో చిక్కుకున్న మావోయిస్టులను ఏ అవశేషాలు లేకుండా మట్టుబెట్టాలని మొండిగా వ్యవహరిస్తున్నది. హింస ఏ రూపంలో ఉన్నా అడ్డుకోవాలి. అంతేకానీ, హింసను హింస ద్వారానే (అదీ మన పౌరులపై) ముగించాలనుకోవడం సరైనది కాదు. యుద్ధం వద్దని, చర్చలకు పిలవాలని, ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆలోచించాలని ప్రత్య ర్థి కోరిన తర్వాత కూడా యుద్ధమే చేయాలనుకోవడం ఆమోదయోగ్యం కాదు. ఇది మన బిడ్డలను మనమే చంపుకొంటున్నామనడానికి ఉదాహరణ. నేను సుమారు పదేండ్ల పాటు బెల్లంపల్లి, వరంగల్, కరీంనగర్, అనంతపురం వంటి దట్టమైన అటవీ ప్రాం తాల్లో ఐపీఎస్‌గా పనిచేశాను. ఆ సమయంలో నక్సలైట్లు, మిలిటెంట్లుగా అడవిలో ఉన్నవారు, ఈ రోజు చాలామంది రాజకీయ నాయకులుగా, వ్యాపారవేత్తలు గా, ఉద్యోగులుగా, వ్యవసాయ దారులుగా సమాజంలో గౌరవంగా బతుకుతున్నారు. వీరిని తెలంగాణ ఉద్య మం కూడా చాలా ప్రభావితం చేసింది. కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పర్యటించిన ప్రతీసారి చాలామంది మిత్రులు కలిసి ఈ విషయాన్ని నాతో పంచుకుంటుంటారు. అయితే ఇది అంత సులువుగా సాధ్యం కాలేదు. ప్రాణాలకు తెగించి, అడవిలో నక్సలైట్లు ఉన్నచోటుకే వెళ్లి, వారిని కలిసి, మాట్లాడి ఒప్పించడం అంటే మాటలు కాదు. అలాంటి ప్రయత్నాల్లో కొన్నిసార్లు కాల్పులు కూడా జరిగాయి. ఇరువైపులా ప్రాణాలు పోయాయి. ఈ విధంగా ప్రయత్నించిన నాలాంటి చాలామంది అధికారులు వారికి టార్గెట్‌గా మారారు. కుటుంబాలతో సహా భారీ మూల్యం నేటికీ చెల్లించుకుంటూనే ఉన్నాం. వాస్తవానికి చాలామంది మావోయిస్టులు రాజ్యంపై యుద్ధం చేయడానికో లేదా రాజ్యాన్ని ఓడించాలనే లక్ష్యంతోనో అడవిబాట పట్టలేదు. వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అవమానాలు, వ్యవస్థలో ఉన్న లోపాలను చూసి బాధింపబడినవారు, భూస్వాముల ఆగడాలు, వివక్షను సహించనివారు, అధికారుల దోపిడీని, దౌర్జన్యాలను ఓర్వలేనివారు సిద్ధాంతం పట్ల ఆకర్షితులై వెళ్లారు. అడవిలో ఉన్న వారికి కూడా తెలుసు వారు రాజ్యాన్ని ఓడించలేరని, అదంత సులువు కాదని. కానీ, వెళ్లిన తర్వాత తిరిగివచ్చే అవకాశం లేక అక్కడే చిక్కుకుపోతారు. నక్సలైట్లు, మిలిటెంట్లకు లొంగిపోయే అవకాశం కల్పించి, ప్రతిభ ఆధారంగా వారికి సహాయం లేదా ఉపాధి కల్పించి, పోలీసు వేధింపులను ఆపి, అవసరమైతే వ్యవసాయ భూమిని కూడా ఇచ్చే వెసులుబాటు కల్పిస్తే వారు కచ్చితంగా జనజీవన స్రవంతిలో కలిసేందుకు అంగీకరిస్తారు. పదేండ్ల పాటు నేను పని చేసిన అటవీ ప్రాంతాల్లో ప్రభుత్వాలు, అధికారులు చేసింది సరిగ్గా ఇదే. హుస్నాబాద్, హుజూరాబాద్, కరీంనగర్, వేములవాడ, వరంగల్, ములుగు వంటి ప్రాంతాల్లో, 2002 కాలంలో చావుకు భయపడకుండా అడవుల్లోకి వెళ్లి వారిని, వారి కుటుంబాలను కలిసి 'అజ్ఞాతం-స్వేచ్ఛ', 'పరివర్తన సదస్సు', 'నిమ్మజ్జనం' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా సాయుధులైన నక్సలైట్లకు జీవనాధారం చూపి, వారికి కావాల్సిన సహకారం అందించి వేల మందిని లొంగిపోయేలా చేసి, జనజీవన స్రవంతిలో మేము కలుపగలిగాం. అంతేకాదు, దేశంలోనే మొదటిసారిగా దాదాపు వంద మందికి పైగా మిలిటెంట్లు ఆయుధాలతో సహా ప్రభుత్వం ముందు లొంగిపోయేలా కృషిచేశాం. 2004లో వరవరరావు, హరగోపాల్, కన్నాభిరాన్ వంటి మేధావులతో ఏర్పడిన పీస్ కమిటీ (కమిటీ ఆఫ్ కన్సర్న్డ్ సిటిజన్స్) సూచన మేరకు ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపింది. అవి సఫలమయ్యాయి. కానీ, ఒప్పందం ప్రకారం మావోయిస్టులు ఆయుధా లు విడువకపోవడంతో యథావిధిగా ప్రజాకోర్టులు పెట్టి చట్టాన్ని తామే చేతుల్లోకి తీసుకోవడంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. ఇపుడు కూడా ఒకవైపు మావోయిస్టులు శాంతి మంత్రం జపిస్తూనే, మరోపక్క మం దు పాతరలతో పోలీసులను మట్టుపెట్టడం వంటి ఘటనలు విమర్శలకు తావివ్వడమే కాకుండా, వారి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుంది. ఇలాంటి చర్యలు తిరిగి ప్రతిపాదిత చర్చల విఫలానికి దారితీసే ప్రమాదం ఉన్నది. ప్రస్తుతం మావోయిస్టులే చర్చలకు పిలవాలని కోరుతున్నారు. ఒప్పందం కుదుర్చుకోవడానికి సిద్ధమంటున్నారు. కాబట్టి భారత ప్రభుత్వం ఆలోచించాలి. అవసరమైతే ఒక మెట్టు దిగిరావాలి. ఎందుకంటే మావోయిస్టులు కూడా ఈ దేశ బిడ్డలే. ఇదేమీ ఇండియా-పాకిస్థాన్, రష్యా- ఉక్రెయిన్, ఇజ్రాయిల్-పాలస్తీనా దేశాల మధ్య యుద్ధం కాదు. కాబట్టి ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి. నక్సలైట్లను చర్చలకు ఆహ్వానించాలి. వారికి మాట్లాడే అవకాశం ఇవ్వాలి. మనుషులను చంపుకొంటూపోతే యుద్ధం ముగియదని గ్రహించాలి. చంపితే మనుషులే చస్తారు తప్ప, భావజాలం చావదని తెలుసుకోవాలి. మేధావులు, ఉద్యమకారులు, ప్రొఫెసర్లు, రిటైర్డ్ అధికారులు, ప్రతిపక్ష పార్టీల సలహాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. నక్సలైట్లకు ఉన్న అనుమానాలు, అవసరాలు, వారి భావాలు, బాధలను కూడా అర్థం చేసుకోవాలి. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అడవుల్లో ఉన్న అరుదైన, విలువైన సహజ వనరుల దోపిడీ కోసం నక్సలైట్ల ఏరివేత మొదలెట్టారని, వారితో పాటు అమాయక ఆదివాసీల ను కూడా నిర్దాక్షిణ్యంగా చంపుతున్నారని, మహిళలపై లైంగికదాడులు చేస్తున్నారనే వాదనలకు జవాబివ్వాల్సిన బాధ్యత అధికారులు, ప్రభుత్వంపై ఉన్నది. మావోయిస్టులు కూడా ఆయుధాలన్నీ ఒకచోట పెట్టి లేదా మూడో పక్షానికి అప్పగించి చర్చలకు హాజరై సంపూర్ణ, శాశ్వత పరిష్కారం చూపే మార్గాలను ఆలోచించాలి. తిరిగి ఆయుధాలు ముట్టుకోబోమని హామీ ఇవ్వాలి. అవసరమైతే ప్రజాస్వామ్యబద్ధంగా పేదల పక్షాన నిలబడి కొట్లాడే హక్కు రాజ్యాంగం ప్రకారం ఉందని గుర్తుచేసుకోవాలి. భారత రాజ్యాంగం ఆయుధాలు చేతబట్టడాన్ని ఒప్పకోదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని గ్రహించాలి.

# సజావుగా సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు - 2025 సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. ఆదివారం అనంతపురం నగరంలోని శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారా అంటూ అధికారులతో జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జామర్లు పని చేసేలా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, తహసిల్దార్ మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు



అనంతపురం, : యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు - 2025ను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా అబ్జర్వర్ ఎం.ఎం.నాయక్, ఐ.ఏ.ఎస్ (సెక్రెటరీ టు గవర్నమెంట్, సోషల్ వెల్ఫేర్ శాఖ) ఆదేశించారు. ఆదివారం అనంతపురం నగరంలోని శారద నగర్ లో ఉన్న జేఎన్టీయూఏ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఆర్టీవో ఆఫీస్ పక్కన ఉన్న కేఎస్ఎన్ గవర్నమెంట్ యూజీ అండ్ పీజీ కాలేజ్ ఫర్ ఉమెన్, టవర్ క్లాక్ వద్దనున్న గవర్నమెంట్ కాలేజ్ ఫర్ మెన్, ఎస్ఎస్బిఎన్ అండ్ డిగ్రీ కాలేజ్ లలో నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా అబ్జర్వర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,




అనంతపురం,: ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో విశాఖపట్నంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ను లో చేసుకోవాలని తెలిపారు. యాప్ లో ఎంటర్ అయ్యాక లాంచ్ అని వస్తుందని, లాంచ్ ని క్లిక్ చేస్తే లాగిన్, రిజిస్ట్రేషన్ వస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ మీద క్లిక్ చేస్తే ట్రైనర్ రిజిస్టర్, సిటిజన్ రిజిస్టర్ అని వస్తుంది, సిటిజన్ రిజిస్టర్ మీద క్లిక్ చేసి పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డ్, జెండర్, డేట్ ఆఫ్ బర్త్, కమ్యూనికేషన్ అడ్రస్, పూర్తి వివరాలు నమోదు చేసిన తర్వాత ఓటిపి మీద క్లిక్ చేస్తే మొబైల్ నెంబర్ కి ఓటిపి వస్తుంది, ఓటిపిని ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పెద్దఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

# పసుపు పండుగను విజయవంతం చేద్దాం రండి

**కడప మహానాడుకు తరలి రావాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**జగన్ రెడ్డి ఇలాకాలో అప్పుడే భయం మొదలైంది**



**అందుకే కరోనా అంటూ నాటకాలు మొదలు పెట్టారన్న సునీత**

అనంతపురం: కడపలో రేపటి నుంచి జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలు, నాయకులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి మహానాడు నేపథ్యంలో ఆమె అనంతపురంలోని తన నివాసంలో పార్టీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహానాడు అనేది ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామన్నారు. ఆనాడు ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి వరకు ఇది ప్రతి కార్యకర్తకు పండుగ లాంటి రోజన్నారు. తొలిసారి కడపలో జరుగుతున్న ఈ మహానాడుకు మొదటి రెండురోజులు ఒక్కోరోజు 30వేలమందికి పైగా ప్రతినిధులు మూడవ రోజు జరిగే బహిరంగసభకు కనివినీ ఎరుగని రీతిలో 5లక్షల మంది వరకు నాయకులు కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్ర నాయకత్వం, మహానాడు నిర్వహణ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. రాప్తాడు నియోజకవర్గం నుంచి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివస్తున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జగన్ ఇలాకాలో మహానాడు అన్నప్పటి నుంచి వైసీపీలో వణుకు మొదలైందన్నారు. ఇప్పటికే 11సీట్లకు పరిమితమైన వైసీపీ.. రానున్న రోజుల్లో ఇంకా పతనావస్థకు చేరుకుంటుందన్నారు. ఆ భయంతోనే అప్పుడే కడపలో జరిగే పసుపుపండుగకు ఆటంకం సృష్టించాలని చూస్తున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరోనా కేసులు లేనప్పటికీ మహానాడు ద్వారా కొవిడ్ మరింత విజృంభించే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నరాన్నారు. మహానాడును వాయిదా వేసుకోమని చెప్పడం.. అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం చూస్తుంటే.. వారిలో భయం ఏవిధంగా ఉందో అర్థమవుతోందన్నారు. టీడీపీ కార్యకర్తలు ఇవేవి పట్టించుకోకుండా మహానాడును విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే సునీత కోరారు...

# ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ...

# నిధులు మంజూరు చేయించిన మంత్రి.

-సర్కార్ ఆసుపత్రికి ప్రత్యేక నిధులు మంజూరు.

-ప్రభుత్వాసుపత్రిలో ప్రజల సౌకర్యా ల కోసం నిధులు మంజూరు.

-రోడ్డు నిర్మాణం, మరుగుదొడ్ల రిపేర్లకు రూ.13.5 లక్షల నిధుల మంజూరు.

-రాష్ట్ర విద్య వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



ధర్మవరం : ధర్మవరం ప్రభుత్వాసుపత్రిలో ప్రజల సౌకర్యాల కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రూ.13.5 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే ప్రజల సౌకర్యార్థం అంతర్గత తారు రోడ్డు నిర్మాణానికి, మరుగుదొడ్ల రిపేర్ల కోసం ఈ నిధులు మంజూరు చేయించారు. ధర్మవరం పట్టణంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా ప్రజల కోసం ఆసుపత్రిలో నూతన భవన నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరు చేయించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ 100 పడకలు ఉన్న ఆసుపత్రిని 150 పడకల ఆసుపత్రిగా ఆధునికరించడంతోపాటు, కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం 10 పడకల డయాలసిస్ కేంద్రాన్ని కూడా మంత్రి ఏర్పాటు చేయించారు. తాజాగా తారు రోడ్డు, మరుగుదొడ్ల రిపేర్ల కోసం రూ. 13.5 లక్షల నిధులు మంజూరు చేయించి ధర్మవరం ప్రజలపై తనకున్న ప్రేమను మరోసారి చాటిచెప్పారు.

# జెండా మోసిన కార్యకర్తల రుణం తీర్చుకుంటాం

**నెల్లూరు పదో డివిజన్లో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశమైన రాష్ట్రమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి**

**ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని క్రమక్రమంగా నెరవేరుస్తున్నాం**

**కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటాం**

**మంత్రి కుమార్తె షరణికి ఘనంగా స్వాగతం పలికిన పదో డివిజన్ టిడిపి శ్రేణులు**



నెల్లూరుమే **25 ,నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** జెండా మోసిన కార్యకర్తల రుణం తీర్చుకోవడం తమ బాధ్యత అని, ఇందుకోసం కార్యకర్తల సంక్షేమంతో పాటు నెల్లూరు నగర అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారని మంత్రి కుమార్తె షరణి తెలియజేశారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని పదవ డివిజన్లో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు తిరుమల నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి నారాయణ కుమార్తె షరణి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకి టిడిపి శ్రేణులు సాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. కార్యకర్తలతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడిన ఆమె వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పొంగూరు షరణి మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో మంత్రి నారాయణ కోసం జెండా పట్టి ఎవరైతే నిరంతరం కష్టపడ్డారో వారి రుణం తీసుకునేందుకు తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు పలు సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చారని వాటన్నిటిని పరిష్కరించేందుకు అంచెలంచలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తల కృషి ఫలితమే మంత్రి నారాయణ గారికి 10వ డివిజన్లో అత్యధిక మెజార్టీ తీసుకొచ్చేలా చేసిందన్నారు. అలాంటి కార్యకర్తల రుణం తీర్చుకునేందుకు నారాయణ గారి కుటుంబం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఇందుకు విశేషంగా కృషి చేస్తున్న తిరుమల నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏ సమస్య వచ్చిన తమను కార్యకర్తలు సంప్రదించవచ్చని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు తిరుమల నాయుడుతో పాటు .. డివిజన్ అధ్యక్షులు వెంకటరావు,బూత్ కన్వీనర్ గురు ప్రసాద్..మల్లి కార్జున.. శ్రీనివాస్

# వ్యక్తిగత కక్షలతో ఇరువర్గాలు ఘర్షణ.

-కొడవళ్లు, రాడ్లతో, కట్టెలతో పరస్పర దాడులు

-పలువురికి తీవ్రగాయాలు

-ధర్మవరం మండలం ఏలుకుంట్లలో ఘటన.



ధర్మవరం రూరల్ : ఏలుకుంట్ల వ్యక్తిగత కక్ష్యల నేపథ్యంలో ఇరువర్గాల ఘర్షణపడి కొడవళ్లు, రాడ్లు, కట్టెలతో దాడులు జరిగాయి. 9మంది తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం జరిగింది. రూరల్, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బొగ్గు నాగరాజు, తిరువీధుల విజయ్ రెండేళ్ల క్రితం వ్యక్తిగత కారణాలతో ఘర్షణ పడ్డారు. ఒకరినొకరు దాడులు చేసుకున్నారు. అప్పట్లో కేసులు కూడా నమోదయ్యాయి. అయితే ఆదివారం తిరువీధుల విజయ్ చెరువు సమీపంలోకి వెళ్ళాడు. అక్కడే నాగరాజు తోట వద్ద వెళుతూ విజయ్ కనిపించడంతో పాత కక్షలు నేపథ్యంలో ఎందుకు ఇక్కడికి వచ్చావుంటూ గొడవపడ్డాడు. దీంతో ఆ గొడవ కాస్త పెద్దదైంది. ఒకరినొకరు ఘర్షణ పడ్డారు. తిరువీధుల విజయ్ వెంటనే గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులు, బంధువులకు గొడవ విషయం తెలియజేశాడు. బొగ్గు నాగరాజు కూడా తమ వర్గీలతో కలిసి కొడవళ్ళు, ఇనుప రాడ్లు, కట్టెలు తీసుకుని విజయ్ వర్గ్యులపై దాడులకు దిగారు. దీంతో ఇరువర్గాలు గ్రామంలో ఘర్షణ పడ్డారు. ఈ దాడిలో తిరువీధుల విజయ్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, అశోక్, అప్ప స్వాములకు తలకు, కాళ్లకు, చేతులకు తీవ్రంగా గాయపడి రక్త గాయాలు అయ్యాయి. తిరువీధుల విజయ్ వర్గ్యుల దాడిలో సత్యమయ్య, దామోదర్ లకు గాయాలయ్యాయి. వీరిని హుటాహుటిన ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ హేమంత్ కుమార్, రూరల్ ఎస్సై శ్రీనివాసులతో కలిసి గ్రామానికి చేరుకుని ఘర్షణ గల కారణాలపై ఆరా తీశారు. ముందస్తు జాగ్రత్తగా స్పెషల్ పార్టీ పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట స్పెషల్ పార్టీ పోలీసులు, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ పరేడ్ మైదానంలో

# సామూహిక యోగాసనాల సాధన

**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని "యోగాంధ్ర" వేడుకలలో**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి**

**యోగా విశిష్టతను తెలియజేసేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్న జిల్లా పోలీసు శాఖ**



అనంతపురం : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఈరోజు యోగా సాధన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర వేడుకలలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ పాల్గొని యోగాసనాల సాధనతో పాటు ప్రసంగించారు. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని... మానసిక ప్రశాంతతకు, ఒత్తిడి నియంత్రణకు కూడా ఎంతగానో దోహదపడుతుందన్నారు. నిత్యం విధుల్లో తలమునకలై ఒత్తిడికి లోనయ్యే పోలీసు సిబ్బందికి యోగా బాగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితులలో యోగా అత్యంత ప్రాధాన్యత సంచరించుకుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాను గుర్తించి ఆచరిస్తున్నారన్నారు. ఒత్తిడి, ఆందోళనల నుండీ ఉపశమనం కల్గిస్తుందని... ప్రతీ ఒక్కరు మానసికంగా, భౌతికంగా దృఢత్వం కల్గి ఉంటారన్నారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నెల రోజులపాటు నిర్వహించనున్న ఈ "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా ప్రజలు మరియు యువత ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డీఎంహెచ్ఓ ఈ.బి.దేవి, సి.ఐ లు ధరణీకిశోర్, హరినాథ్, రాజు, ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఆయుష్ విభాగాల అధికారులు, యోగా ఇన్స్ట్రక్టర్లు కృష్ణవేణి, గురురాజారావు, చలపతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలోనే ది బెస్ట్ స్కూల్ గా

# వి.ఆర్.సి పాఠశాలను మారుస్తున్నాం..

**రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి వెల్లడి**



నెల్లూరు : దేశంలోనే ది బెస్ట్ మోడల్ స్కూల్ గా వి.ఆర్.సి పాఠశాలను తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరణి తెలిపారు. నెల్లూరు నగరంలోని విఆర్సీ మైదానంలో చేపడుతున్న స్కూల్ ఆధునీకరణ పనులను పొంగూరు షరణి పరిశీలించారు. పనుల్లో మరింత వేగం పెంచాలని ఎన్సీసీ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా షరణి మీడియాతో మాట్లాడారు. మా నాన్న నిరుపేద కుటుంబం నుంచి వచ్చారని.., ఆపేదల కష్టాలు ఆయనకు బాగా తెలుసన్నారు. ఎన్నికల సమయంలో పేద పిల్లల పరిస్థితి చూసి మాట ఇచ్చారని.. ఆ మాట ప్రకారమే పనులు సెరవేగంగా చేస్తున్నారన్నారు. 1975 లో పురుడుపోసుకున్న వీఆర్ హైస్కూల్ ని వైఎస్సార్సీపీ మూసేసిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు మూతపడ్డ వీఆర్ హై స్కూల్ ని ఓపెన్ చేసేందుకు ఎంచుకొన్నారని.. ప్రతీ పేద విద్యార్థికీ నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో మంత్రి నారాయణ ముందుకు వెళ్తున్నారన్నారు. స్కూల్ ఆధునీకరణ పర్యవేక్షణ బాధ్యతలు తనకు అప్పగించారన్నారు. జూన్ 12 న స్కూల్ ప్రారంభమౌతుందని. ప్రపంచస్థాయి మౌలికసదుపాయాలు కల్పించబోతున్నామన్నారు. దేశంలోనే బెస్ట్ స్కూల్ గా తీర్చిదిద్దాలన్నదే మా నాన్న గారి సంకల్పం అని ఆమె వెల్లడించారు. ఎన్సీసీ సిబ్బంది పనులను వేగంగా చేస్తున్నారని, సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన 4 కింద కొంత మంది విద్యార్థులను దత్తత తీసుకుంటున్నానని ఆమె తెలిపారు. రోబోటిక్ లాబ్ , కంప్యూటర్ ల్యాబ్ , సైన్స్ ల్యాబ్ , నూతన టెక్నాలజీని ఏర్పాటు చేస్తున్నారని.. వీఆర్సి హై స్కూల్ ను రోల్ మోడల్ గా నిలబెట్టి మాట నిలబెట్టుకొంటామన్నారు..

# ఆంధ్ర సీనియర్ క్రికెట్ జట్టుకు

# మచ్చా దత్తారెడ్డి, వినయ్ కుమార్ ఎంపిక

## దేవ్ భూమి గోల్డ్ కప్ కు ఆంధ్ర సీనియర్ జట్టు ఎంపిక



అనంతపురం : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్గొనే ఆంధ్ర సీనియర్ జట్టును ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ ఎంపిక చేసింది దేవ్ భూమి జాతీయస్థాయి సీనియర్ అంతర్ రాష్ట్రాల క్రికెట్ పోటీలో పాల్గొనే ఆంధ్ర జట్టుని ఎంపిక చేసింది ఎంపికలో అనంతపురం జిల్లాకు చెందిన అనంతపురం సీనియర్ క్రికెట్ క్రీడాకారులు మచ్చా దత్తారెడ్డి, వినయ్ కుమార్ ఆంధ్ర సీనియర్ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు ఈ నెల 29 నుంచి డెహ్రాడూన్ లో జరగనున్న దేవ్ భూమి గోల్డ్ కప్ సీనియర్ క్రికెట్ పోటీలలో వీరు పాల్గొంటారు. అనంతపురం నుంచి గత ఏడాది కాలంలో ప్రతిభను కనబరచిన క్రికెటర్లను ఈ పోటీలకు ఎంపికచేశారు. అనంతపూర్‌కు చెందిన కుడిచేతి వాటం టాప్-ఆర్డర్ బ్యాట్స్‌మన్ మరియు వికెట్ కీపర్ ఆంధ్ర రంజీ ప్లేయర్ మచ్చా దత్తా రెడ్డి గత ఏడాది ఆంధ్ర సీనియర్ పురుషుల జట్టుకు ఎంపికయ్యాడు. అతను గతంలో రెండు సీజన్లలో ఆంధ్ర అండర్ 19 జట్టుకు మరియు కడపలో గోవాపై తన తొలి సెంచరీ సాధించిన ఆంధ్ర అండర్ 23 పురుషుల జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. అనంతపూర్‌లోని కురుగుంట గ్రామానికి చెందిన ఎడమచేతి వాటం స్పిన్నర్ మరియు ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ అయిన బి. వినయ్ కుమార్‌ను ఆంధ్ర సీనియర్ పురుషుల జట్టుకు ఎంపిక చేశారు. ఆంధ్ర రంజీ ట్రోఫీ జట్టులో కూడా అతను పాల్గొన్నాడు. అనంతపురం జిల్లా నుంచి దేవ్ భూమి గోల్డ్ కప్ క్రికెట్ పోటీలకు ఎంపికైన మచ్చా దత్తారెడ్డి, వినయ్ కుమార్ లను జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి భీమలింగరెడ్డి ఇతర సభ్యులు, సీనియర్ క్రికెటర్లు అభినందించారు.

# సైకిల్ తొక్కిన మంత్రి సవిత



పెనుకొండ : కడపలో మంగళవారం నుంచి జరగనున్న టీడీపీ మహానాడుకు ఆ పార్టీ కార్యకర్తలతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా 44 మంది తెలుగు తమ్ముళ్లు పెనుకొండ నుంచి కడపకు సైకిల్ పై ర్యాలీగా బయలుదేరారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని మంత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. తెలుగు తమ్ముళ్లతో కలిసి వై జంక్షన్ వరకూ మంత్రి రెండు కిలో మీటర్ల మేర సైకిల్ తొక్కి వారిలో ఉత్తేజాన్ని నింపారు. అనంతరం మంత్రి సవిత విలేకరులతో మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీ నుంచి కడపలో మూడ్రోజుల పాటు జరిగే టీడీపీ పెద్ద పండగ మహానాడుకు నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు బయలుదేరారన్నారు. 44 మంది టీడీపీ కార్యకర్తలు పెనుకొండ నుంచి కడపలో నిర్వహిస్తున్న మహానాడు ప్రాంగణానికి సైకిల్ ర్యాలీగా బయలుదేరారన్నారు. చరిత్రలో నిలిచిపోయేలా కడప మహానాడును నిర్వహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కడపలో జరిగే మహానాడు గుర్తుండిపోతుంది

**గతంలో జరిగిన మహానాడులకు భిన్నంగా కడపలో ఉంటుంది**

**రాయలసీమ వాసుల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా మహానాడు నిర్వహిస్తాం**

**కడపలో మహానాడు సంబరం**

**తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**



కడప : కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన కడపలో మహానాడు వేదిక ఏర్పాట్లను ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు ఇతర నేతలతో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహానాడు ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయన్నారు. జగన్మోహన్రెడ్డి సొంత జిల్లాలో మహానాడును ఘనంగా నిర్వహించి విజయవంతం చేసేందుకు పనిచేస్తున్నట్లు తెలిపారు. టీడీపీ ఆవిర్భావం తర్వాత కడపలో మహానాడు నిర్వహించడం ఇదే మొదటిసారి. ఇది ఓ ప్రత్యేకత కాగా, చంద్రబాబు 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జరుగుతున్న మహానాడు కావడం మరో ప్రత్యేకతన్నారు. అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొని 2024లో అధికారంలోకి వచ్చామని... ఏడాది కాలంలో అనుకున్న దానికంటే సీఎం చంద్రబాబు నాయుడు మెరుగైన పాలన అందించారని అన్నారు. ఈ సమయంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పార్టీ వ్యవహారాలు, ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలపై సమగ్ర చర్చ

## జర్నలిస్టుల పిల్లల ఫీజుకు

# వాసుపల్లి రూ.10,000సాయం

### మీడియాకిచ్చిన హామీలు అమలు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం :: మైనార్టీ వర్గానికి చెందిన ప్రజా ఫోకస్ రిపోర్టర్ భాష కుమార్తె కళాశాల ఫీజు నిమిత్తం రూ.5000లు, మరొక ప్రముఖ జర్నలిస్టుకి రూ.5000లు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సహాయం అందజేశారు. ఆశీలమెట్ట దక్షణ వైసిపి పార్టీ కార్యాలయంలో సొంత నిధులతో రూ.10,000ల మొత్తాన్ని ఆర్థిక సాయం చేశారు. జర్నలిస్టుల కోసం వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న సహాయ సహకారాలు పట్ల ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వేత్తగా పిల్లల ఉన్నత చదువులు అభ్యసించాలని వారి విద్య కోసం తోచిన ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. సమాజ శ్రేయస్సు కోరుతూ నిరంతరం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వారికి కనీసం అక్రిడేషన్ లాంటి గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పాత్రికేయులకు ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని వాసుపల్లి కోరారు. లేని పక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని వాసుపల్లి తెలిపారు. కార్యక్రమంలో 30వ వార్డ్ అధ్యక్షుడు దశమంతల మాణిక్యాలరావు, సౌత్ బూత్ కమిటీ 39 వ వార్డు అధ్యక్షులు ముజుబ్ ఖాన్, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన

# పట్టించుకోని కమిషనర్..లక్ష్మి కాంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో: తెలంగాణ పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని లక్ష్మీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తులు ఇష్టానుసారంగా రోడ్లు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సర్వేనెంబర్ 25/1 లో పెరుమోళ్ళకుంట నుంచి నాదం చెరువు పోయే ఫీడర్ చానల్ కు జక్క వెంకట్ రెడ్డి అనే బిల్డర్ నీళ్లు పోయే దారిలో 10 ఫీట్ల హైట్ రోడ్డు వేస్తూ రైతులకు ఇబ్బందికి గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై ఎన్నిసార్లు కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తర్వాత పనులు స్పీడుగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ లో ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రైతులకు మంచి చేయాలని తెలిపారు....



# బ్లడ్ ప్రెషర్ పై అవగాహన రాలి.

### డాక్టర్ పి. జగదీష్




జియ్యమ్మవలస/ : పార్వతీపురంమన్యం జిల్లామే24 జియ్యమ్మవలస లో ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది. ఆధ్వర్యంలో శనివారం బ్లడ్ ప్రెషర్ అవగాహన రాలి చేపట్టారు. అలాగే డాక్టర్ పి జగదీష్ మాట్లాడుతూ అధిక రక్తపోటు అనేది శరీర ధమనులపై ప్రభావం చూపే ఒక సాధారణ పరిస్థితి దీనిని రక్తపోటు కూడా అంటారు. అలాగే ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాటు ధూమపానం మానేయడం వ్యాయాయ%శీ% చేయడం బాగా తినడం వంటివి అధిక రక్తపోటును నివారించడానికి చికిత్స చేయడానికి సహాయపడతాయి అని ఆయన అన్నారు. అధిక రక్తపోటు ఉన్న కొంతమందికి ఇవి ఉండవచ్చు. తలనొప్పి. శ్వాసఆడకపోవుట. ముక్కు నుండి రక్తం కరాడం.అన్నారు. ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా హాస్పిటల్ కి వచ్చి రక్తపోటు పర్య వేక్షించుకోవాలని ఆయన అన్నారు.స్ట్రోక్, గుండెపోటు ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. రక్తపోటు ర్యాలీలో ప్రజలకు అధిక రక్తపోటు గురించి, దాని లక్షణాలు, కారణాలు చికిత్స గురించి అవగాహన కల్పించడమే లక్ష్యం. ఆయన అన్నారు. అధిక రక్తపోటు ర్యాలీ యొక్క ప్రాముఖ్యత:

**ప్రజల్లో అవగాహన:**

అధిక రక్తపోటు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా, వారు వారి రక్తపోటును తనిఖీ చేయమని ప్రోత్సహించబడతారు వారి ఆరోగ్యానికి గల ప్రమాదాన్ని అంచనా వేయగలుగుతారు.

**ప్రమాదం యొక్క గుర్తింపు:**

అధిక రక్తపోటు లక్షణాలు ఏమిటో తెలుసుకోవడం ద్వారా, ప్రజలు వారి రక్తపోటును తనిఖీ చేయాలని అవసరమైనప్పుడు వైద్య చికిత్స పొందాలని ఆయన తెలిపారు.

రక్తపోటు ర్యాలీలు అధిక రక్తపోటును నియంత్రించటానికి చికిత్సకు ప్రోత్సాహం అందిస్తాయి.

**ప్రజారోగ్యానికి సహకరించడం:**

అధిక రక్తపోటు గురించి అవగాహన కల్పించడం ద్వారా, ప్రజారోగ్యానికి సహకరించడం సాధ్యమవుతుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ హైమావతి. హెచ్ ఈ లక్ష్మీకాంతం. హెచ్ ఎస్ శ్రీనివాసరావు. స్టాఫ్ నర్స్ రత్నం. హెల్త్ అసిస్టెంట్ జి రాజేష్. వి భూషణ్. ఆశాలుపాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో యోగా శిక్షణ తరగతులు

తగరపువలస అవంతి కళాశాలలో జె.ఎన్.టి.యు, గురజాడ విజయనగరం వారు సూచనలు మేరకు అంతర్జాతీ య యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు, ప్రతిరోజు కళాశాలలో అధ్యాపకులకు, ఇతర సిబ్బందికి మరియు విద్యార్థులకు యోగా శిక్షణ తరగతులను నిర్వహించనున్నారు. మొదటిరోజు యోగా తరగతులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ గారు ఆధ్వర్యంలో విజయ వంతంగా నిర్వహించారు. ఈ యోగా శిక్షణ కార్యక్రమంలో అధ్యాపకులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం థీమ్ గా యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ను గుర్తు చేసుకున్నారు సంపూర్ణమైన, ఆరోగ్యవంతమైన జీవితానికి యోగ ఒక ఔషదం అని కొనియాడారు . ఈ కార్యక్రమము ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ గారు, డా. షరీఫ్ గారు, చిన్నయ్య గారు, కనక మహాలక్ష్మి గారు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## మహిళలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం..

### ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు



చోడవరం, : చోడవరం నియోజకవర్గం లో రావికమతం, వడ్డాది, బుచ్చయ్యపేట నియోజకవర్గ కేంద్రం చోడవరం మండలంలోని 32 గ్రామాల్లో దుడ్డు వీధి శ్రీ నూకంబికా కళ్యాణ మండపం లో ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను శనివారం చోడవరం శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం, మహిళల్లో ఆత్మగౌరవం ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం కూటమి ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మహిళల్లో నైపుణ్యాభివృద్ధి ని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, మహిళలు స్వయం శక్తితో ఉపాధిని సంపాదించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుంది ఈ అవకాశాలను ఉపయోగించుకొని కుటుంబా ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆంజనేయులు, అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతిని తెలుగువారి ఆత్మగౌరవ దినోత్సవంగా ప్రకటించాలి

ఇకపై ప్రజల కోసం పూర్తిగా పనిచేస్తా...

తెలుగు శక్తి పంథా మారుస్తా

27న బొబ్బిలిపులి ఆడియో విడుదల

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలబడితే.. తెలుగుజాతి ప్రతిష్టని ప్రపంచ స్థాయికి చంద్రబాబు తీసుకెళ్లారు

- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్




విశాఖపట్నం : **ప్రజాస్వామ్యం న్యూస్ మే 24 :** ఎన్టీఆర్ జయంతిని "తెలుగువారి ఆత్మగౌరవ దినోత్సవంగా" ప్రకటించాలని, ప్రభుత్వం పరంగా దీనిని నిర్వహించాలని, దీనిపై ప్రభుత్వం సోమవారం లోగా జీఓ విడుదల చేయాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు ఏ జిల్లా మహానాడులోను దీనిపై తీర్మానం చేయలేదన్నారు. ఈ ఏడాది అయినా ప్రకటించాలని బి.వి.రామ్ కోరారు. ఇది తెలుగు ప్రజల అందరి కోరికని తెలిపారు. శనివారం హోటల్ మేఘాలయ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను ఎన్టీఆర్ వీరాభిమానినని, అదేవిధంగా చంద్రబాబు అంటే కూడా తనకు గౌరవం ఉందన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ నిలబడితే, తెలుగుజాతి ప్రతిష్టని ప్రపంచస్థాయికి చంద్రబాబు తీసుకెళ్లారన్నారు.ఇకపై ప్రజల కోసం పూర్తిగా పనిచేస్తాను, తన పంథా మారుస్తానని, కొత్త బి.వి.రామ్ ని ఇకపై చూస్తారన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ఉంటుందన్నారు. 1982లో తెలుగు వారిని మద్రాసీ అని, ఇడ్లీ సాంబార్ అని హేళనచేసేవారన్నారు. అది చూసి భరించలేక ఎన్టీర్ పార్టీ పెట్టి మాకు తెలుగుజాతి ఉంది , ప్రత్యేక రాష్ట్రం ఉందని ఇందిరాగాంధీ ని ఎదిరించి తెలుగువారి పౌరుషాన్ని అనాడే చాటారు. ఇప్పటికీ ఆయన్ని పార్టీలకు అతీతంగా గౌరవిస్తారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆత్మగౌరవ దినోత్సవం పాటిస్తే తెలుగువారి గౌరవం మరింత పెంచినట్లు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**27న బొబ్బిలిపులి ఆడియో విడుదల**

ఈనెల 27న బొబ్బిలిపులి ఆడియో విడుదల ఉదయం 9 గంటలకు ఉంటుందని, ఈ సందర్భంగా ప్రకటించారు. అన్యాయాన్ని సహించదు, అక్రమాలను ఒప్పుకోదు, ఎదుటి వారు ఎవరైనా ప్రశ్నిస్తూ ముందుకు కదులుతానని బి.వి.రామ్ ప్రకటించారు. ప్రజా ప్రగతి కొరకే నా ఈ పోరాటం, వంద మంది దాడి తో బి.వి.రామ్ ని హతమార్చారు. ఈ కొత్త బి.వి.రామ్ ప్రజలకు అన్నగా, తమ్ముడి, ప్రతి ఇంటి పెద్ద కొడుకుగా, మానవుడిగా "బొబ్బిలిపులి" ఎన్టీఆర్ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.

## కూకట్ పల్లిలో ప్రెస్ క్లబ్ స్థలం మరియు నిర్మాణం కొరకు శేరి సతీష్ రెడ్డికి వినతి పత్రం

### అందజేసిన కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య



కూకట్ పల్లి : కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలం మరియు నిర్మాణం కొరకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని,శనివారం రోజు ఉదయం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డికి కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని,అలాగే జర్నలిస్టులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడంతో పాటు హెల్త్ కార్డులు,ఇన్సూరెన్స్ అందిస్తామని,సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలూ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పీ.వీ నాగరాజు,అడ్వైజర్ బి. కిషోర్ చారి, కో-ఆర్డినేటర్ ఎం.కళ్యాణ్ చక్రవర్తి, కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,వి.సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. లక్ష్మి, కల్చరల్ సెక్రటరీ కాసాని రంజిత్ కుమార్, ఈసీ మెంబర్ రవీందర్ రెడ్డి, వీర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన లబ్ధిదారులకు మొండి చెయ్యి..!!

### రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, అక్రమార్కులకు స సకల సౌకర్యాలు!



గిరిజన రైతులకు న్యాయం చేయాలి రావికమతం, : రావికమతం మండలంలోని కవగుంట గ్రామంలో జరిగిన రి సర్వేలో రద్దు పరిచిన గిరిజన రైతులకు పట్టా, పాస్ పుస్తకాలను పునరుద్ధరించి తమకు న్యాయం కల్పించాలని బాధిత రైతులు సమాల కళ్యాణం, రోబ్బా వరహాలు దొర, సమాల శంకర్రావు, రోబ్బ దేవుళ్ళు, రబ్బ నాగరాజు, తదితర గిరిజన రైతులందరూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బాధిత రైతులందరూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. గతంలో ప్రభుత్వం మాకు పట్టాలు, పాసుపుస్తకాలు,ఆన్లైన్ కూడా ప్రభుత్వం ఇచ్చి ఉన్నదన్నారు. వాటిని బేకాతర చేస్తూ రెవెన్యూ, సర్వే సిబ్బంది తమ పేర్లను తొలగించి, ప్రభుత్వ గయాలు భూమిగా చూపించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేరున ఆన్లైన్, పాస్ పుస్తకాలు చేసి ఇవ్వడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి కుటుంబ సభ్యుల పేరున రెవెన్యూ సిబ్బంది నమోదు చేసిన భూమికి గతంలో పట్టా కానీ, ఆన్లైన్ కానీ ఏమీ లేదన్నారు. అటువంటి ప్రభుత్వ భూమికి ఇవేమీ లేకుండా ఏ రకంగా ఆన్లైన్ పాస్ పుస్తకాలు చేస్తారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ తమ భూమికి ప్రభుత్వ గయాలు భూమిగా ఏ విధంగా చూపిస్తారని వారు ఆరోపిస్తున్నారు. తక్షణమే తమకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు పాస్ పుస్తకాలు ఆధారంగా కొత్త పాస్ పుస్తకాలను అందజేయాలని, పేరున ఆన్లైన్ నమోదు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తమకు అన్ని హక్కులు కల్పించిన తమకు ఇలా చేయడానికి గల కారణం ఏమిటో రెవెన్యూ సిబ్బంది తక్షణమే తెలియపరచాలన్నారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లడానికి ఎట్టి పరిస్థితుల్లో వెనకాడబోమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రీ సర్వేలో జరిగిన అనేక అక్రమాలు, తప్పుతాడకులకు సంబంధించి రెవెన్యూ సదస్సులలో ఫిర్యాదు చేసుకున్నప్పటికీ నేటి వరకు వాటికి పరిష్కారం దొరకకపోవడం చాలా దారుణమని గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఎర్నిమాంబ అమ్మవారి దేవాలయంలో అన్నసమారాధన - ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం : : జ్ఞానాపురంలో శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి జాతర మహోత్సవము లలో బాగంగా ఈరోజు జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారి అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి అన్న ప్రసాద నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్న ప్రసాద కౌంటర్ ప్రారంభించి, అన్న ప్రసాదాన్ని భక్తులకు కాసేపు వడ్డించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో సురేష్ బాబు, స్థానిక టిడిపి, బిజెపి, జనసేన పెద్దలు జెర్రిపోతుల ప్రసాద్, సతీష్, ఆంథోనీ శేఖర్, మధు, రమణ, గణేష్, సునీత, శ్రీను, శ్రీధర్, ఆలయ అర్చకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థిక భరోసా

# కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం..

### ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు



చోడవరం / రావికమతం, : మండలంలోని కొత్తకోట గ్రామంలో బీసీ బాయ్స్ హాస్టల్ లో శనివారం ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ప్రారంభించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం, మహిళల్లో ఆత్మగౌరవం ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం కూటమి ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది... మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి మహిళల్లో నైపుణ్యాభివృద్ధి ని పెంచే దిశగా కృషి చేస్తుంది. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజూ క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, మహిళలు స్వయం శక్తితో ఉపాధిని సంపాదించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుంది ఈ అవకాశాలను ఉపయోగించుకొని కుటుంబా ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజాన కొండ నాయుడు, అధికారులు మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



# 20సూత్రాలు పై చర్చ.



అనకాపల్లి, : ఉదయం 9 గంటలకు, 20 సూత్రాల అమలు కార్యక్రమం స్టేట్ చైర్మన్ లంకా. దినకర్ బీజేపీ అనకాపల్లి జిల్లా కార్యాలయం కు విచ్చేసి, జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, జిల్లా కోర్ కమిటీ మరియూ జిల్లా %=నెప్త్రఖు% కారులు, అసెంబ్లీ కన్వీనర్ లతో సంభాషించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికీ ప్రియ ప్రధాని వికశిత భారత్ కల సాకారమయ్యేందుకు ఈ 20 సూత్రాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియజేసారు. అలానే ఈ కార్యక్రమం పేరు వికసిత భారత్ ప్రయోజిత కార్యక్రమం గా మార్చబోతున్నట్టు తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగంటి అప్పారావు, ఈర్లే శ్రీరామమూర్తి, సీనియర్ నాయకులు పుట్టా గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 45 సంవత్సరాలు దాటిన పోలీస్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్,



అనకాపల్లి : (విశాఖ, వెంకోజీ పాలెం), మే 24: పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, 45 సంవత్సరాల పైబడి ఉన్న సుమారు 750 మంది పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా పోలీసు శాఖ ప్రకటించింది. పని ఒత్తిడితో పాటు శారీరక మానసిక ప్రయాసలకు లోనవుతున్న సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ ఆసుపత్రిలో 13 రకాల పరీక్షలు గుండె, కిడ్నీ, మహిళలకు మామోగ్రఫీ తదితర ఖరీదైన పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. విశాఖపట్నం, వేంకోజిపాలెంలో ఉన్న మెడికవర్ హాస్పిటల్ మరియు అచ్యుతాపురం చెందిన ఋషిల్ డెకర్స్ లిమిటెడ్ వారి సహకారంతో ఈ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు మే 24, 2025 నుండి ప్రారంభమవుతాయి. ప్రతి రోజు 50 మంది చొప్పున పరీక్షలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పోలీసుల శ్రేయస్సు కోసం ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు అత్యంత అవసరం. అనకాపల్లి ఎస్పీ ని, ఋషిల్ డెకర్ లిమిటెడ్ ప్రతినిధులను, మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను" అని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, పోషకాహారం, మితాహారం, వ్యాయామం, మరియు సానుకూల దృక్పథంతో జీవించాలని డీఐజీ సూచించారు. కుటుంబాలకు మీరు ఆశ్రయంగా ఉన్నందున, మీ ఆరోగ్యం మీద మీరు జాగ్రత్త వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఋషిల్ డెకర్ లిమిటెడ్ ప్రతినిధి, మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం, అనకాపల్లి జిల్లా సివిల్ మరియు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రారంభ రోజు 50 మంది సిబ్బందికి విజయవంతంగా పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీ తో పాటు మెడికవర్ సెంట్రల్ హెడ్ డాక్టర్ సిహెచ్.అరుణ్ కుమార్, ఋషిల్ డెకర్ లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఏ.కె.రాయ్, అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డి.టి.సీ డీఎస్పీ బి.మోహనరావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, బాల సూర్యారావు, అప్పలనాయుడు, నరసింగరావు, రామకృష్ణ, మన్మధరావు, ఎస్సైలు ఆదినారాయణ, విశ్వనాథం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# యోగా మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ,



అనకాపల్లి : అంతర్జాతీయ యోగా దినోత్సవంపురస్కరించుకొని యోగాంధ్ర- 2025 కార్యక్రమంలో భాగంగా 24, 25 తేది లలో వందమంది మాస్టర్ ట్రైనర్లకు యోగా శిక్షణ అందించనున్ననట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. మే 24వ తేది శనివారం ఉదయం 7:00 గంటల నుండి స్థానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. మే 24, 25 తేదీల్లో శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని, మాస్టర్ ట్రైనర్లు తదుపరి మండలాల్లో షెడ్యూల్ ప్రకారం యోగ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేశారు. ప్రజలందరూ యోగాంధ్ర-2025 కార్యక్రమంలో పాల్గొనాలని, యోగాంధ్ర యాప్ నందు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## డీలర్ వ్యవస్థ పై ఎండియు వ్యవస్థ ఆధిపత్యాన్ని కృకటి వేళ్లతో పెకలించిన కూటమి ప్రభుత్వం




అనకాపల్లి, : 20-1-2021 వరకు సాఫీగా సాగుతున్న డీలర్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం కార్యకర్తలకు ఉపాధి కల్పించాలనే దురుద్దేశంతో డీలర్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎండియు వ్యవస్థ ద్వారా రేషన్ మాఫియా బాగా పెరిగిందని గమనించిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులైనా కొణతాల రామకృష్ణ అసెంబ్లీ సాక్షిగా డీలర్ వ్యవస్తే బాగుందని గుర్తించి మరల వారికి అప్పజెప్పితే ప్రజలకు సకాలంలో రేషన్ సరుకులు అందుతాయని కూటమి ప్రభుత్వానికి సూచించారు. వెంటనే స్పందించి జూన్ 1 నుంచి రేషన్ దుకాణం ద్వారా డెలివరీ చేయాలని ప్రకటించినందుకు రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి లోకేష్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ,%వీూ% ఎంపీ సీఎం రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా శనివారం రింగ్ రోడ్ లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , మరియు అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రామ్కి, మాజీఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ యూనియన్ నాయకులు కడిమిశెట్టి గాంధీ, దాడి రమణ, పెంటకోట నాయుడు , దయాల్ రాజు, కరణం శ్రీను, కొణతాల బుజ్జి, కాశి విశ్వనాథం, చింతల సత్తిబాబు పాల్గొన్నారు

# మంచి సందేశాత్మక చిత్రం "రొమియో"

## - రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు



శ్రీకాకుళం : సందేశాత్మక చిత్రంగా "రొమియో" నిలుస్తుందని, ముఖ్యంగా యువతకు హత్తుకునేలా ఉంటుందని రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. స్థానిక పి.ఎన్ కాలనీలో ఉన్న వరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో రొమియో ఇండిపెండెంట్ చిత్రం ముహూర్తపు సన్నివేశాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు క్లాప్ కొట్టి ప్రారంభించి మాట్లాడుతూ ఈ దేవాలయంలో పూజ కార్యక్రమం జరుపుకున్న చిత్రాలన్నీ విజయవంతం అయ్యాయని, ఈ చిత్రం కూడా ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో విజయం సాధిస్తుందన్నారు. శ్రీకాకుళం నుండి ఉత్తమ కళాకారులున్నారని, వారి ప్రతిభను బయట ప్రపంచానికి తెలియజేయటం హర్షణీయమన్నారు. ఈ చిత్రంలో నటించే ప్రతీ ఒక్కరూ కష్టపడి నటించారని, వారి ప్రతిభను ప్రత్యక్షముగా చూశానన్నారు. రోమియో చిత్రం మంచి విజయం సాధించి మన కళాకారులకు, చిత్ర దర్శక, నిర్మాతలకు, నటీ, నటులకు, సహాయ నటులకు, చిత్ర యూనిట్ సబ్యులకు మంచి పేరు, ప్రఖ్యాతులు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో చిత్ర హీరో, కెమెరా మాన్, డైరెక్టర్ ఐన తేజ్ మహేంద్ర, డైరెక్టర్ ప్రేమ్ సుప్రీమ్, డైరెక్టర్ తారక్, సీనియర్ నటులు రమేష్ నారాయణ్, అగ్గున బాబురావు, రమణ మణిగాము, సహజ నటుడు సాయి సుధాకర్, ఇతర నటి, నటులు పాల్గున్నారు.



# బాల్య వివాహాలను అరికడదాం:సర్పంచ్ మోహనప్రియ



తిరుపతి జిల్లా,ఏర్పేడు మండలం.: శనివారం- ఎండి పుత్తూరు గ్రామ సచివాలయం నందు గ్రామ సర్పంచ్ కందాటి మోహన్ ప్రియ ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల రక్షణ కమిటీ సభ్యులకు మరియు సచివాలయ సిబ్బందికి బాల్యవివాహాల మీద బాల కార్మికుల మీద అవగాహన కల్పించడం జరిగింది. చిన్న వయసులో బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కార్యకర్త సుమలత మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల ఆడపిల్లలు కాబోయే తరంలో తల్లులుగా మారతారు కాబట్టి ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు గ్రామంలో ఎవరైనా బాల్యవివాహాలు చేసుకునే పక్షంలో 1098 కి గాని దగ్గరలోని అంగన్వాడీలో గాని సచివాలయం సిబ్బందికి గాని సంబంధిత అధికారులకు తెలియజేయాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భువనేశ్వరి హెల్త్ సూపర్వైజర్ మంజుల గారు ఏఎన్ఎం లలిత గారు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు బాలల సంఘం సభ్యులు పిల్లల తల్లిదండ్రులు రావడం జరిగింది.

# తుడా అభివృద్ధికి అందరూ కలసికట్టుగా పనిచేద్దాం.

## - చైర్మన్ సి.దివాకర్ రెడ్డి.



తిరుపతి జిల్లా.. : శనివారం- తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) అభివృద్ధికి అందరూ కలసికట్టుగా పనిచేద్దామని తుడా చైర్మన్ సి.దివాకర్ అధికారులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధ్యక్షతన అన్ని విభాగాల అధికారులతో పరిచయ సమావేశం నిర్వహించారు. తుడా పరిధిలో అభివృద్ధి పనులు, ఆయా విభాగాల అధికారుల విధులు తదితరాలను ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తుడా పరిధిలోని అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని అభివృద్ధికి సహకరించాలని అన్నారు. తుడా పరిధిలో జరిగే అన్ని అభివృద్ధి పనులు, లే అవుట్ల ఏర్పాటు పారదర్శకంగా జరిగేలా అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని అన్నారు. తుడా నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. తుడా లో జరుగుతున్న అభివృద్ధి ఇతర సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అందరూ పనిచేయాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న లే అవుట్లలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బందికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అందరూ నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో సెక్రెటరీ డాక్టర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవికుమారి, ఉద్యానవన శాఖాధికారి మాలతి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ నందు అంబులెన్స్ యూనియన్ ఏఐటీయుసి అనుబంధంతో స్టాండ్ ప్రారంభోత్సవం



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి.: శనివారం- శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ నందు అంబులెన్స్ యూనియన్ బంధముతో స్టాండ్ ప్రారంభోత్సవం సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి జనామాల గురవయ్య మెడికల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర శ్రీకాళహస్తి పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి లు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో ఎక్కడ ఎమర్జెన్సీ అయినా అంబులెన్స్ సేవలు చేస్తున్నటువంటి అంబులెన్స్ కార్మికులకు ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా అనాధ శవాలను ఉచిత సేవలు అందించాలని వీరు కోరారు పేదలకు అనుకూలంగా ఆపద సమయాలలో ఆదుకోవాలని మీ వంతు మీరు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు దిలీప్ భాష సుబ్రహ్మణ్యం ఎస్.కె చానా జాకీర్ ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు మురళి ఏఐఎస్ఎఫ్ మునీ చందు కాలేశా వేదం శేఖర్ దుర్గా పెళ్లూరు శివ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధీ కూలీలకు బిల్లులు వెంటనే చెల్లించాలి:-

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.చిన్నప్ప యాదవ్ డిమాండ్.!



శింగనమల, : శింగనమల మండలం,కొరివిపల్లి ఉపాధి హామీ పథకంలో గత 10 వారాలుగా పని చేసిన కూలీలకు బిల్లులు చెల్లించకపోవడాన్ని సీపీఐ తీవ్రంగా నిరసించింది. ఈ సమస్యపై కొరివిపల్లి గ్రామంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో పరిశీలన కార్యక్రమం నిర్వహించబడింది.కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం మండల కార్యదర్శి ఓబులపతి, టెక్నికల్ అసిస్టెంట్ సరస్వతి, పీడబ్ల్యూడీ అసిస్టెంట్ నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,"గత 10 వారాలుగా పని చేసిన కూలీలకు బిల్లులు రాకపోవడం వల్ల వారు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులను కూలీల ఖాతాల్లో జమ చేయాలి.ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలి,కూలి రేటును రూ.700 కు పెంచాలి.కూలీలకు అవసర మైన పనిముట్లు,మజ్జిగ,మెడికల్ కిట్లు వంటి సౌకర్యాలను పనిస్థలాల్లో అందుబాటులో ఉంచాలి," అని డిమాండ్ చేశారు. డ్రై ల్యాండ్ హార్టికల్చర్ ద్వారా పండ్ల మొక్కలు నాటి ఉన్నవారికీ బిల్లులు రాకపోవడం గమనార్హం అని ఆయన తెలిపారు.కూలీల శ్రమకు తగిన న్యాయం జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణస్వామి,కుళ్ళాయి స్వామి,వీరనారప్ప,ఓబిలేసు, దస్తగిరి,గంగేశ్వరి,నారాయణమ్మ, తిరుపాలు,హాజీబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కార్యాలయంలో ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలతో సమావేశం.

మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు ప్రైవేట్ యాజమాన్యంతో సమావేశం.

విద్య విషయంలో మంత్రికి మంచి పేరు తేవాలి!

పేద విద్యార్థులపై కాసింత ఫీజుల వెసులుబాటు కల్పించాలి.

స్కూళ్లలో విద్యార్థులకు అధునాతన సౌకర్యాలు కల్పించాలన్నదే మంత్రి ఆశయం.

-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం : శ్రీ సత్య సాయిజిల్లా ధర్మవరం పట్టణం యందు శనివారం ఎన్డీఏ కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంతో మంత్రి ఆదేశాల మేరకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యాజమాన్యం, స్కూల్ హెడ్మాస్టర్ల తో పలు ప్రత్యేక విషయాలు చర్చించడం జరిగింది. గత ప్రభుత్వంలో స్కూల స్థితిగతులను, కష్టాలను స్కూల్ యాజమాన్యం హరీష్ బాబుకి విన్నవించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ... విద్యార్థుల చదువు వారి భవిష్యత్తుకు దారి. విద్య వారి జీవితానికి స్ఫూర్తి దాయకం కావాలి. వారు స్కూళ్లను, మిమ్మలను నమ్మి సుదూర ప్రాంతాల నుండి వస్తుంటారు. తల్లిదండ్రులు నమ్మకంతో మీ స్కూళ్లకు చేర్పించి ఉంటారు. కనుక ఆ విద్యార్థులను మన బిడ్డలుగా భావించి, మంచి స్ఫూర్తితో వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని, ఫీజుల విషయంలో నియంత్రణను పాటించాలని, ఫీజుల పట్టికను స్కూలు బయట వేయాలని, పేద విద్యార్థులకు అందుబాటులో ఫీజులు కల్పించాలని, ఫీజులంటూ... విద్యార్థులను వారి తల్లిదండ్రులను పీడించకూడదు. విద్యార్థుల జీవితాలను కాపాడాల్సింది మీ బాధ్యతే అని మీరు గుర్తు పెట్టుకోవాలని, విద్యార్థులకు ఆట స్థలంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలదే మంత్రి సిద్ధాంతమని.... ఆశయమని, స్కూళ్లలో ఏ కష్టం వచ్చినా మంత్రి కార్యాలయం ను సంప్రదించాలని ఎవరికి లంచాలు గాని, డబ్బులు గానీ ఇవ్వకూడదని, అలా ఎవరైనా మిమ్మల్ని డిమాండ్ చేస్తే అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని, మంత్రి సహాయ సహకారాలు ఎల్లవేళలా మీ పట్ల ఉంటాయని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు బస్సులో వస్తుంటారు, ఆ బస్సులు కండిషన్లో ఉండాలి! ఏవైనా ప్రమాదాలు జరిగితే వాటికి మీరే బాధ్యత వహించాలి. కనుక బస్సుల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, విద్యార్థులకు సౌకర్యవంతమైన బస్సు ఫీజులను కల్పించాలని, మంత్రి తరపున హరీష్ బాబు వారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం మరియు హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో గిరిజనులకు దర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025 పక్కాగా అమలవ్వాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేయాలి

జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల,: గిరిజన ప్రాంతాలలో గిరిజనుల అభ్యున్నతికి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025 పథకాన్ని పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశిస్తూ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే ఈ కార్యక్రమం పై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన ప్రాంత సముదాయాల్లో సురక్షిత గృహనిర్మాణం, శుభ్రమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, పోషకాహారానికి మెరుగైన ప్రాప్యత, విద్యుత్ సరఫరా, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగ ప్రచారం, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ వంటి రంగాలపై విస్తృత పరిషత్ విస్తృత ప్రచారం కల్పిస్తూ సంబంధిత అంశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే సందర్భంలో జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్ మరియు జన్ ధన్ అకౌంట్లను తప్పనిసరిగా ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఎంపీడీవోలను, ఎమ్మార్వో తదితరులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వికసిత్ భారత్ 2047 దార్శనికతకు అనుగుణంగా గిరిజన ప్రాంతాల్లో సామాజిక-ఆర్థిక అభివృద్ధికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వెంకటాంపల్లి అక్కమ్మ జాతరకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను ఆహ్వానించిన ఆకుల విజయ్ కుమార్ బాబు:-



శింగనమల,: శింగనమల నియోజకవర్గం, నార్పల మండలం వెంకటాంపల్లి గ్రామంలో ప్రతియేటా ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించబడే అక్కమ్మ జాతరకు ఈసారి ప్రత్యేక ఆకర్షణగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గారిని ఆహ్వానించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు),ఆయనతోపాటు వెంకటాంపల్లి సాయినాథ్,నాగ ప్రసాద్ గార్లు ఎంపీ గారిని స్వయంగా కలసి జాతరకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% "అక్కమ్మ తల్లి జాతర మన సంస్కృతి,భక్తి సంప్రదాయాలకు నిదర్శనం. గౌరవనీయ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఈ వేడుకలో పాల్గొనడం గ్రామస్థులందరికీ గర్వకారణంగా ఉంటుంది," అని పేర్కొన్నారు.

# అనంతపురంలో కాయల వారి వివాహానికి హాజరైన ఆకుల విజయ్ కుమార్ బాబు:-



శింగనమల,:అనంతపురం స్థానికంగా ప్రసిద్ధి చెందిన శ్రీ సెవెన్ కళ్యాణ మండపం లో ఇటీవల ఘనంగా నిర్వహించిన కాయల వారి వివాహ శుభకార్యక్రమం.ఈ వేడుకకు అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. అనంతపురం ఎమ్మెల్యే డా. దగ్గుబాటి ప్రసాద్,అహుడా చైర్మన్ టీసీ వరుణ్ గారితో కలిసి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నార్పల ఆకుల విజయ్ కుమార్ (బాబు) ఈ శుభకార్యానికి విచ్చేశారు. వారు నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షించారు.

# ఐదవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు..

## ఏ ఐ టి యు సి, కార్మిక సంఘం ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం




ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని 650-2 సర్వే పై న్యాయం జరిగేంత వరకు ఈ రిలే దీక్షలు ఆగవు అని ఏ ఐ టి యు సి, కార్మిక సంఘం, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషియన్ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ రిలే దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, రిలే దీక్షలో పాల్గొన్నారు. అనంతరం ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికుల రిలే దీక్షల కార్యక్రమానికి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా హాజరై మద్దతు తెలిపారు. తదుపరి సకల రాజా మాట్లాడుతూ దాదాపు మూడు నెలల నుంచి ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికుల సమస్యల గురించి ఏఐటీయూసీ , భారతకమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపడుతున్న ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి వారి సమస్యల గురించి అధికారులకి విన్నవించడం జరిగింది అని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేయాలని అనేక విధాలుగా వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ర్యాలీలు,ధర్నాలు చేయడం జరిగింది అన్నారు. అయినా కూడా రెవెన్యూ అధికారులో ఎటువంటి స్పందన లేకపోవడం. చీమకుట్టినట్ల కూడా లేకపోవడం దారుణమని మండిపడ్డారు.కార్మికులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరించడం సమంజసం కాదు అని వారి హితోపలికారు. ఈ ప్రభుత్వ అధికారులు కార్మికుల పట్ల ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం ,కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు అని స్పష్టం చేశారు.కార్మికులకు న్యాయం జరిగేంతవరకు ఈ పోరాటంలో కార్మికులకు అండగా ఉంటామని, వారికి న్యాయం చేసే వరకు ఈ ఉద్యమాలు చేస్తూనే ఉంటామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య,సురేంద్ర, మసూద్, వేణుగోపాల్,ఓబులేసు, నాగేంద్ర,చిన్న, జనార్ధన్, మహిళా సమాఖ్య నాయకులు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీ.జీ. భరత్




కర్నూలు, :- ప్రతి నియోజకవర్గంలో స్టేడియం ఏర్పాటు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా కర్నూలు నగరంలో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పేర్కొన్నారు.. శనివారం కర్నూలు మండలం మునగాలపాడు గ్రామం బాల సాయిబాబా స్కూల్ పక్కన ఉన్న ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్, విజయవాడ ఎంపీ మరియు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రౌండ్ విస్తీర్ణం ఎంత ఉంది,లెవెలింగ్ పనులు, ఫెన్సింగ్ పనుల పురోగతి గురించి మంత్రి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు ..మంచి ఆర్కిటెక్ట్ తో, అవసరమైన సౌకర్యాలతో, మంచి డిజైన్ లతో స్టేడియంను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి ఏ సి ఏ ప్రతినిధులకు సూచించారు. విజయవాడ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్రౌండ్ ప్రణాళిక ను జూన్ 7 వ తేది నాటికి రూపొంది ంచాలన్నారు...అనంతరం అభివృద్ధి పనులు ప్రారంభించి, త్వరితగతిన గ్రౌండ్ నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ గ్రౌండ్ ను రోవర్ తో సర్వే చేయించి నివేదికను రేపటి లోపు ఇవ్వాలని కలెక్టర్ కర్నూలు మండలం తహశీల్దారు ను ఆదేశించారు.. అనంతరం మంత్రి, కలెక్టర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించారు.. ట్యాంక్ ఎదురుగా ఉన్న భూమిని ఆక్రమణకు గురి కాకుండా చూసుకోవాలని మంత్రి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ఆ భూమిని ఎకో పార్క్ లా అభివృద్ధి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండుమూడి శ్రీనివాస్, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కర్నూల్ ఆర్డీవో సందీప్, కర్నూలు మండల తహసిల్దార్ రమేష్ బాబు, కర్నూలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు..





# గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చొరవ ప్రజల ప్రశంసల వెల్లువ:-



శింగనమల, : శింగనమల నియోజకవర్గం ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను ముందుగా గుర్తించి చర్యలు తీసుకునే నేతగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నిలుస్తున్నారు. ఇటీవల చక్రాయపేట పంచాయతీ పరిధిలోని పోతురాజు కాలువ గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యపై స్పందించిన తీరు స్థానికులను ఎంతో ఆకట్టుకుంది. గ్రామంలో మురుగునీటి నిల్వ వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి లోనవుతుండగా,ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లగానే వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అధికారి సిబ్బంది మోహరించి,డ్రైనేజీ పూర్తిగా శుభ్రం చేశారు.ఈ చర్యల వల్ల గ్రామంలో తిరిగి శుభ్రత నెలకొంది.దుర్వాసన,దోమలు, నీటి నిల్వ వంటి సమస్యలు తొలగిపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఇలా తక్షణ స్పందనతో గ్రామ సమస్యకు పరిష్కారం చూపిన శ్రావణి శ్రీ పనితీరుపై గ్రామస్తులు మక్కువతో స్పందించారు."ఇలా తక్షణమే స్పందించే నాయకులు నేటి కాలంలో అరుదు.మా వంతుగా శ్రావణి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం," అంటూ పలువురు గ్రామస్థులు చెప్పారు.పోతురాజు కాలువ వాసులు ఆమెను అభినందిస్తూ %-% "ప్రజల కష్టాలు చూసి పక్కా నిర్ణయం తీసుకున్న మా ఎమ్మెల్యే శ్రావణికి శభాష్అంటున్నాం," అని ప్రశంసలతో ముంచెత్తారు.ఈ సంఘటన మరోసారి నిరూపించింది %-% ప్రజల పట్ల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి ఉన్న నిబద్ధత ఎంత గొప్పదో. ఆమె నాయకత్వం గ్రామాభివృద్ధికి అండగా నిలుస్తోందని ఈ గ్రామస్తుల స్పందన తెలియ జేస్తోంది.అయితే కొంతమంది స్థానికులు నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చిన్నపాటి సమస్యలు ఎమ్మెల్యే దృష్టి వరకూ కాకుండా ప్రస్తుతం వృత్తి పరంగా ఉండే పంచాయతీ అధికారులు కాలయాపన కాకుండా ప్రజల సమస్యలపై దృష్టి పెడితే బాగుంటుంది అని గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు.

## మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దండి

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల,: జిల్లాలో మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి జరపాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మలవిసర్జన రహిత గ్రామాలు, పారిశుద్ధ్యం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, డిపిఓ శివారెడ్డి, డిపిఆర్సి కోఆర్డినేటర్ మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఓడిఎఫ్ ప్లస్ కింద చేపట్టి పెండింగ్లో ఉన్న 62 గ్రామాలను మల్ల విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై సర్వే చేయించి వాటి వినియోగానికి చర్యలు తీసుకునేలా ఈఓఆర్డిలు, ఎంపిడిఓలకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రతి కుటుంబం నిర్మించుకున్న మరుగుదొడ్డిని ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ట్యాంకుల పరిశుభ్రత, క్లోరినేట్ చేసిన తాగునీటి సరఫరా, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలపై సమీక్షించి ఎప్పటికప్పుడు పిఆర్ వన్ యాప్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతోపాటు గ్రామాల్లో ఉన్న చెత్తకుప్పలను పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత ఇంకుడు గుంతలు, ప్రభుత్వ/ప్రైవేటు సంస్థల ఆవరణలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలతో పాటు కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల వివరాలు సేకరించడంతో పాటు వాటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి నెల మూడో శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో అన్ని వ్యాధుల వ్యాప్తికి పరిసరాల అపరిశుభ్రత కారణమని వీటి నివారణకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ ముమ్మర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

## టీడీపీ శాశ్వత సభ్యత్వం, తెలుగుదేశం పార్టీలో ఒక గౌరవం

- ఎమ్మెల్యే గొండు. శంకర్



శ్రీకాకుళం : స్థానిక టీడీపీ కార్యాలయంలో శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గొండు .శంకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారని, ఇదొక మహోత్తర కార్యాచరనన్నారు. టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం ఈ దేశం పార్టీ లో ఒక గౌరవమని, రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ అని, కార్యకర్తలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారిని దృష్టిలో ఉంచుకొనే ఈ శాశ్వత సభ్యత్వాన్ని అమలుపరిచారన్నారు. శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న ప్రతీ వ్యక్తికి సౌలభ్య సౌకర్యాలను టీడీపీ కల్పిస్తుందన్నారు. ఇందులో భాగముగా ఈ రోజు జిల్లా నలుమూలల నుండి వచ్చి శాశ్వత సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు శాశ్వత సభ్యత్వ కార్డులను అందించారు.

## టీడీపీ శాశ్వత సభ్యత్వం, తెలుగుదేశం పార్టీలో ఒక గౌరవం

- ఎమ్మెల్యే గొండు. శంకర్



శ్రీకాకుళం:స్థానిక టీడీపీ కార్యాలయంలో శాశ్వత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గొండు .శంకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారని, ఇదొక మహోత్తర కార్యాచరనన్నారు. టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం ఈ దేశం పార్టీ లో ఒక గౌరవమని, రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ అని, కార్యకర్తలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారిని దృష్టిలో ఉంచుకొనే ఈ శాశ్వత సభ్యత్వాన్ని అమలుపరిచారన్నారు. శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న ప్రతీ వ్యక్తికి సౌలభ్య సౌకర్యాలను టీడీపీ కల్పిస్తుందన్నారు. ఇందులో భాగముగా ఈ రోజు జిల్లా నలుమూలల నుండి వచ్చి శాశ్వత సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు శాశ్వత సభ్యత్వ కార్డులను అందించారు.

## డోన్ నియోజకవర్గంలో వైఎస్సార్ సిపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా: క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆదం



నంద్యాల జిల్లా డోన్ : డోన్ మున్సిపాలిటీ వైఎస్ ఆర్ సి పి క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా తనను నియమించినందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కి నూతనముగా నియమింపబడిన క్రిస్టియన్ మైనార్టీ సెల్ చిట్టెం ఆదాం శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవి రావడానికి సహకరించిన మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ కి కౌన్సిలర్లు మల్లికార్జున రెడ్డి,సాదిక్ కు తను కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని కాపాడతానని డోన్ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ జెండా 2029లో ఎగురుతుందని తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పలువురు క్రైస్తవులు అభినందనలు తెలిపారు

# ప్రతి గ్రామానికి ఆర్థిక పరిపుష్టి చేకూరాలి

ప్రాధాన్యతా రంగాల్లో సమన్వయంతో లక్ష్యాలు అధిగమించండి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రైమరీ సెక్టార్స్ సమీక్షా సమావేశంలో దిశానిర్దేశం






శ్రీకాకుళం : జిల్లాలోని ప్రతి గ్రామాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ డా. స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రైమరీ సెక్టార్స్ (ప్రాథమిక రంగం) పై సమీక్షా సమావేశంలో ఆయన వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### సమగ్ర సమీక్ష, దిశానిర్దేశం :

వ్యవసాయం, ఉద్యానవన, సెరికల్చర్, వంశధార, ఏపీఎంఐడీసీ వంటి కీలక శాఖల అధికారులతో కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. గ్రామాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను, వనరులను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకునేందుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. తొలుత ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా నిర్దేశించారు.

### మల్టీ సెక్టోరల్ అభివృద్ధి లక్ష్యం:

వ్యవసాయం, ఉద్యానం, పాడిపరిశ్రమ, మత్స్య, పౌల్ట్రీ, పట్టుపరిశ్రమ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, స్వయం సహాయక సంఘాలు, బ్యాంకుల భాగస్వామ్యంతో గ్రామాల్లో సమగ్ర ఆర్థిక పరిపుష్టి సాధించడం ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో ఎంపిక చేసిన గ్రామాలను పూర్తిగా పచ్చదనంతో నింపాలని, సాగులో 60% ఉద్యాన పంటలు ఉండేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో అధిక దిగుబడులు సాధించేందుకు యాజమాన్య పద్ధతులపై రైతుల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు.

### కీలక రంగాలపై దృష్టి:

సాయిల్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ల బలోపేతం, రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీఓలు) బలోపేతం, ఫారం పాండ్ల పరిధిలో ఉద్యాన మొక్కలతో కొత్త ఎకో సిస్టమ్ ఏర్పాటుపై దృష్టి సారించాలని, డ్రోన్ల వినియోగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో సూక్ష్మ సాగు (మైక్రో ఇరిగేషన్) ద్వారా సాగుబడిని విస్తరించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. మార్క్‌ఫెడ్ సహకారంతో ఎరువులు, మందులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### సంస్థాగత భాగస్వామ్యం:

వైవిధ్యమైన శాఖల సమన్వయంతో గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేయాలని, వ్యవసాయం, ఆరోగ్యం, మార్కెటింగ్, పారిశ్రామిక పెట్టుబడుల పరంగా గ్రామాలు ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఓ లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి త్రినాథస్వామి, ఉద్యానవన శాఖ ఎడీ ప్రసాదరావు, ఏపీఎంఐపి డిడీ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు మరచి ప్రజలపై భారాలు మోపడం దారుణం :-సీపీఎం




నంద్యాల జిల్లా డోన్ : ఇచ్చిన హామీలు మరచి ప్రజలపై భారాలు మోపడం దారుణమని మున్సిపల్ పట్టణాలలో 20% ఆస్తి (ఇంటి) పన్నులు పెంచుతూ తెచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం ఉపసంహరించాలని సిపిఎం పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కొండపేటలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు టి.శివరాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరాలకు సంబంధించి పట్టణాలలో ఇంటి పన్ను 20% పెంచుతూ గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.దీని వలన పట్టణ ప్రజలపై అదనపు బారం పడుతుందని ఎన్నికలలో తెలుగుదేశం కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని,పన్నులు పెంచబోమని హామీలు ఇచ్చారని మేనిఫెస్టోలో కూడా పెట్టారన్నారు. ఇప్పుడు ఇచ్చిన మాట తప్పి మరో 20 శాతం ఇంటి పన్నులు పెంచుతూ రీ సర్వే చేయించి 463 కోట్ల రూపాయల అదనపు భారాన్ని ప్రజలపై మోపడానికి ఆదేశాలు జారీ చేయడం దుర్మార్గం అన్నారు.గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి చట్ట సవరణ చేసి జీవో 198 విడుదల చేసిందని గత వైసిపి ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం నడుస్తూ ఇంటి పన్నులు పెంచుతున్నదన్నారు. ఇప్పటికే ప్రతి సంవత్సరం 15% పన్నులు పెరుగుతున్నాయని గత ఐదు సంవత్సరాలలో సుమారు 100% పన్ను పెరిగిందని ఇది ఇంటి యజమానుల మీదనే కాకుండా అద్దెదారులపైన కూడా పరోక్ష ప్రభావం పడుతుందన్నారు.కరెంటు చార్జీలు,రిజిస్ట్రేషన్ చార్జీలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వాలు పట్టణాలలో పౌర సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టకుండా పన్నుల పెంపుపై దృష్టి పెట్టడం తగదన్నారు.అధికారంలోకి వస్తే లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వాలంటరీలను తొలగించబోమని వారి వేతనాలను 10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని తీరా అధికారంలోకి వచ్చాక వాలంటరీలను తొలగించారని మునుపు ఎన్నడూ ఏ ప్రభుత్వం చేయనంత దుర్మార్గంగా వివోఏ లను స్కీమ్ వర్కర్లను ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిస్తూ వారి కుటుంబాలను ఈ ప్రభుత్వం రోడ్డు పాలు చేస్తున్నదని బియ్యం వాహనాలను రద్దు చేయడంతో వాటిపై ఆధారపడిన దాదాపు 20,000 మంది వాహన డ్రైవర్లు హెల్పర్ల ఉపాధి అంధకారమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రజలకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు మారాలని హామీ ఇచ్చిన విధంగా ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలని పెంచిన ఇంటి పన్నుల జీవోను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.లేని యెడల ప్రజలను సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పట్టడం ఖాయమని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జి.కొండయ్య,నాయకులు ఏవి.భాస్కర్ రెడ్డి,బి.నాగమద్దయ్య ఎస్.ఎ.చిన్న రెహమాన్,ధనుంజయ గౌడు తదితరులు పాల్గొన్నారు.

## ఐ వి ఎఫ్ కేంద్రాలు తనిఖీ

శ్రీకాకుళం : శ్రీకాకుళం నగర పరిధిలో గల రీ జాయిన్ ఫెటి లిటీ హాస్పిటల్ 1 హాస్పిటల్, జేమ్స్ హాస్పిటల్ హాస్పిటల్ లో గల ఏ ఆర్టి లెవల్ 2 సెంటర్) ఆసుపత్రులను శుక్రవారం డిప్యూటీ మేరీ కేత్రిన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నమోదవుతున్న ఐవీఎఫ్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పర్యటనలో డిప్యూటీ డెమో వెంకటేశ్వరరావు, హెల్త్ ఎడ్యుకేషన్ విజయలక్ష్మి ఉన్నారు.




## కాంప్లెక్స్ లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్



శ్రీకాకుళం : జిల్లా కేంద్రంలో గల ఆర్టీసీ కాంప్లెక్స్ లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆర్టీసి కాంప్లెక్స్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాంప్లెక్స్ లో మరుగుదొడ్లు, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలను పరిశీలించి ఆర్టీసీ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మరికొన్ని చోట్ల తాగునీటి సదుపాయాన్ని కల్పించాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు ప్రయాణీకులకు బస్సుల సమయాలను తెలియచేసే సమాచార పట్టికలను పరిశీలించారు. ప్రయాణీకులతో బస్ స్టేషన్ లో గల సౌకర్యాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్టీసీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. జిల్లా ప్రజా రవాణా అధికారి ఆకాశపు విజయకుమార్, ఒకటి, రెండవ డిపో మేనేజర్లు అమరసింహుడు, శర్మ,, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా పుట్లూరులో భారీ ర్యాలీ:-

### భారత మిలటరీ బలగాలకు పార్టీ లేనిదిగా ప్రజల సంఘీభావం.!

శింగనమల, : శింగనమల నియోజకవర్గం, పుట్లూరు మండల కేంద్రంలో ఆపరేషన్ సింధూర్ మరియు భారత మిలటరీ బలగాలకు మద్దతుగా ఓ విశేష ర్యాలీ నిర్వహించబడింది.పార్టీలకు అతీతంగా ప్రజలు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొని భారత సైనికుల పట్ల తమ సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశం ం దేశ రక్షణ కోసం సేవలందిస్తున్న సైనికులు, అధికారి స్థాయి నుండి కడుపు కట్టిన జవాన్ల వరకు అందరికీ ప్రజలు అండగా ఉన్నారనే సందేశాన్ని ఇచ్చేందుకు.పాకిస్తాన్ తో ఉద్రిక్తతల నేపథ్యంలో, సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికులకు ధైర్యం కలిగించేలా ఈ కార్యక్రమం సాగింది.ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న అధికారులకు సంఘీభావం తెలిపేందుకు, భవిష్యత్‌లో దేశానికి ఎలాంటి బంధువు వచ్చినా ం ప్రజలు సైనికుల వెన్నంటే ఉన్నారనే సందేశాన్ని చాటేందుకు ఈ ర్యాలీ ఆదర్శంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల ప్రజలు,వివిధ సామాజిక, రాజకీయ వర్గాలనుంచి వచ్చినవారు పార్టీని అతీతంగా ఒకే చోట కలసి దేశభక్తిని చాటారు.




## పశుసంవర్ధక శాఖ సమీక్ష సమావేశం




ఎన్టీఆర్ జిల్లా నందిగామలి : పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జెడి.డాక్టర్. టి., హనుమంతురావు ఎన్టీఆర్ జిల్లా నందిగామ లో గల పశు సంవర్ధక శాఖ నందిగామ డివిజన్ ఉపసంచాలకులు వారి కార్యాలయం లో డిడి .డాక్టర్. మోసెస్ వెస్లీ వారి ఆధ్వర్యం లో శుక్రవారం జెడి.డాక్ట ర్. టి., హనుమంతరావు డివిజన్ పరిధిలో గల పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడి., డాక్టర్. టి., హనుమంతరావు మాట్లాడుతూ పశు వైద్యాధికారులంతా నిర్దేశించబడిన సమయానికి తమ లక్ష్యాలను చేరుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. పాడి రైతులకు సబ్సిడీపై అందజేస్తున్న పశువుల దాన, పశు వైద్యాధికారులకు తమకు కేటాయించబడిన లక్ష్యాలకు అనుగుణంగా పశువుల పచ్చి మేత పెంచుకోవడం కోసం సబ్సిడీపై అందజేస్తున్న గడ్డి , జొన్న విత్తనాలు నిర్దేశించబడిన సమయానికి పాడి రైతులకు అందజేయాలని ఆదేశించారు . వికసిత్ భారత్ లో భాగంగా 2025 - 2047 సం,, రానికి పాలు ,గుడ్లు, మాంసం దిగుబడి పెంచే విధంగా పశు వైద్యాధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో లేడీ డాక్టర్ . మోసెస్ వెస్లీ, ఈఓ.,డి.యల్.డి.ఎ.., గన్నవరం డాక్టర్ . శ్రీనివాసులు , ఏడి., లు వి.ఎ.యస్. లు, ఆ.హా .,లు, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల మిస్సింగ్ డే న్యాయ విజ్ఞాన సదస్సు




జగ్గయ్యపేటజి :పిల్లల మిస్సింగ్ డే సందర్భంగా న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు జగ్గయ్యపేట మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు మే 25న పిల్లలు మిస్సింగ్ డే సందర్భంగా ఉదయం 9 గంటలకు జగ్గయ్యపేట కింగ్స్ స్పోకెన్ ఇంగ్లీష్ ఇన్స్టిట్యూషన్ నందు బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు అధ్యక్షతన పిల్లల మిస్సింగ్ పై పిల్లలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు మాట్లాడుతూ.. పిల్లల కోసం కొన్ని సూచనల తెలియజేయటం జరిగింది. చిన్న పిల్లలు అనుమతి లేని వ్యక్తులతో మాట్లాడవద్దని తెలియని వారి నుండి నుండి బహుమతులు చాక్లెట్లు, బొమ్మలు తీసుకోకూడదని పిల్లలు ఒంటరిగా ప్రయాణించవద్దని పాఠశాల, ట్యూషన్ లేదా ఆటలకు వెళ్తున్నప్పుడు ఎప్పుడూ స్నేహితులు లేదా పెద్దలతో కలిసి వెళ్లాలని అత్యవసర సమాచారాన్ని అందించేందుకు పిల్లలు తల్లిదండ్రుల పేరు, ఫోన్ నంబరు, ఇంటి చిరునామా గుర్తుపెట్టుకోవాలని ఎవైనా బలవంతంగా తీసుకెళ్లేందుకు యత్నిస్తే నాకు తెలిసినవాడు కాదని అని గట్టిగా అరవాలి. ఏమైనా సమస్యలు ఉంటే అత్యవసర నంబర్లు 100 (పోలీసు), 1098 (చైల్డ్‌లైన్), పిల్లలకు సూచనలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మెట్టెల ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు, సీనియర్ న్యాయవాది రాయపూడి శ్రీనివాసరావు, న్యాయవాదులు అన్నెపాగ కరుణ శ్రీ, ఉప్పుతోళ్ల అంకమ్మ రాజు, యం.మురళి, యం.నరేష్, విజయ కుమారి, శ్రావణ్ కుమార్, కింగ్స్ స్పోకెన్ ఇంగ్లీష్ డైరెక్టర్ వడ్డేపల్లి అమర్నాథ్,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## "ఆత్మగౌరవంపై దాడి: టీడీపీ ఎమ్మెల్యేలపై గిరిజమ్మ ఆగ్రహం"

"చైర్‌పర్సన్ గదిలోకి అనుమతి లేకుండా ప్రవేశం

పోలీసులు విచారణ ప్రారంభించాలన్న డిమాండ్".!

"జగన్ ఫోటోపై అభ్యంతరంతో ఎమ్మెల్యేల ఘర్షణ %-% గిరిజమ్మ ఫిర్యాదు".!



అనంతపురం,: ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్టు ఆరోపిస్తూ టీడీపీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లపై ఈ ఆరోపణలు వెలువడ్డాయి.గత 21వ తేదీన జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశం సమయం లో ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు తన అనుమతి లేకుండా తన వ్యక్తిగత ఛాంబర్‌లోకి ప్రవేశించి అసభ్యంగా ప్రవర్తించారని గిరిజమ్మ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోను ఆమె తన వ్యక్తిగత గదిలో ఉంచిన నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని తెలిపారు."ఒక బీసీ మహిళగా చైర్‌పర్సన్ పదవిలో ఉన్న నన్ను ఓర్వలేకే ఈ దాడులు జరుగు తున్నాయి.ఒక చైర్ పర్సన్ గా ఒక మహిళగా నాకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటి?" అని గిరిజమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెతో పాటు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి,మాజీ మంత్రి సాకే శైలజానాథ్,తలారి రంగయ్య,ఇతర స్థానిక నాయకులు అడిషనల్ ఎస్పీ రమణమూర్తికి ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు.అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ,"జెడ్పీ ఛైర్‌పర్సన్ గదిలోకి ప్రవేశించి జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోపై అభ్యంతరం చెప్పడం దారుణం.శాసన సభ్యులు అధికార సభ్యులు కాదు.వారికి ఓటు హక్కు కూడా లేదు.ఇది పూర్తిగా పక్కా ప్లాన్‌తో జరిగిన చర్య,"అని తెలిపారు.ఇక తలారి రంగయ్య మాట్లాడుతూ,"చైర్‌పర్సన్‌కి కేటాయించిన గదిలోకి అనుమతి లేకుండా ప్రవేశించడం చట్టవిరుద్ధం.ఇది గౌరవాన్ని భంగపరచే చర్య.వెంటనే కేసు నమోదు చేసి విచారణ జరపాలి," అని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.ఈ ఘటన స్థానిక పాలనా వ్యవస్థలోని స్వతంత్రతపై,మహిళా నాయకుల భద్రతపై పలు ప్రశ్నలు కలిగిస్తోంది. అధికారుల స్పందన,తీసుకునే చర్యలపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# హెల్తీగా, ఫిట్‌గా ఉండాలని అనుకుంటున్నారా..



శారీరకంగా ఆరోగ్యంగా కనిపించడమే కాదు, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. హెల్తీగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి ఈ సింపుల్ టిప్స్ పాటించాలని నిపుణులు చెబుతున్నారు. వీటిని పాటించడం వల్ల వ్యాధులు శరీరానికి దూరంగా ఉంటాయని అంటున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు తరచూ అంటారు. ఆరోగ్యానికి మించిన సంపద ఏదీ లేదంటారు. కాబట్టి మీరు మీ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. కేవలం శారీరకంగా ఆరోగ్యంగా కనిపించడమే కాకుండా, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. ఈ సింపుల్ టిప్స్ పాటించడం వల్ల హెల్తీగా, ఫిట్‌గా ఉండటమే కాకుండా వ్యాధులు శరీరానికి దూరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

## సమతుల్య ఆహారం తీసుకోండి

మీరు రోజంతా తినే ఆహారం మీ శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఎల్లప్పుడూ సమతుల్య ఆహారం తీసుకోవడానికి ప్రయత్నించండి. మీ ఆహారంలో అన్ని విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు సమతుల్య పరిమాణంలో ఉండటం చాలా ముఖ్యం. దీనితో పాటు, రోజుకు కనీసం 4 లీటర్ల నీరు తాగాలి. మీ ఆహారంలో ఆకు కూరలు, తాజా పండ్లను చేర్చుకోండి. ఉదయం అల్పాహారం తప్పకుండా తీసుకోండి.

క్రమబద్ధమైన జీవనశైలి

ఆరోగ్యంగా ఉండటానికి, క్రమబద్ధమైన జీవనశైలిని కలిగి ఉండటం చాలా ముఖ్యం. మీరు శారీరకంగా చురుకుగా ఉండాలంటే ఇంటి పనులలో సహాయం చేయాలి. ఎక్కువసేపు కూర్చోకుండా లేదా నిద్రపోకుండా ఉండటానికి ప్రయత్నించండి. ఎందుకంటే ఇది ఊబకాయానికి దారితీస్తుంది. అనేక వ్యాధులకు కారణమవుతుంది. ప్రతిరోజూ ఉదయం లేవడం, పళ్ళు తోముకోవడం, స్నానం చేయడం, పోషకమైన ఆహారం తినడం చాలా కష్టమైన పనిలా అనిపించవచ్చు, కానీ శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. మీరు క్రమం తప్పకుండా స్నానం చేయాలి, మీ గోళ్లను కత్తిరించి శుభ్రంగా ఉంచుకోవాలి. ప్రతిరోజూ 7 గంటలు నిద్రపోవాలి.

## క్రమం తప్పకుండా వ్యాయామం

చాలా మంది ఎక్కువగా ఒత్తిడికి గురవుతుంటారు. ఇది అనేక రకాల అనారోగ్యాలకు దారితీస్తుంది. అటువంటి పరిస్థితిలో, క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా, ప్రాణాయామం చేయడం ద్వారా, మీరు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండగలరు.

## ఆరోగ్య పరీక్షలు

ఆరోగ్యంగా ఉండటానికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. ఈ విధానం వల్ల ఏదైనా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. సరైన సమయంలో చికిత్స తీసుకోని ఆరోగ్యంగా ఉండవచ్చు.

## మత్తు పదార్థాలు మానేయండి


ధూమపానం లేదా మద్యం సేవించడం వల్ల మీ ఊపిరితిత్తులు, కాలేయం దెబ్బతింటాయి. ఇది మాత్రమే కాదు, ధూమపానం మీ చర్మాన్ని కూడా దెబ్బతీస్తుంది, దీని కారణంగా మీరు సమయానికి ముందే వృద్ధాప్యంగా కనిపించడం ప్రారంభిస్తారు. కాబట్టి అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.

## మానసిక ఆరోగ్యం

ఒక వ్యక్తి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే పూర్తి ఆరోగ్యంతో ఉన్నాడని అర్థం. అప్పుడే మీరు ఏ పని అయినా చేసుకోగలరు. కాబట్టి మీరు సానుకూలంగా ఆలోచించి ధ్యానం చేయండి. ఇలా చేయడం వల్ల మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు.

# ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తింటే

# 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..



మీరు ఉదయాన్నే ఖాళీ కడుపుతో బొప్పాయి పండు తింటే అది శరీరానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం నుండి ఆధునిక శాస్త్రం వరకు ఉదయం పూట సూపర్ ఫుడ్‌గా బొప్పాయిని పరిగణిస్తారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా చర్మం, బరువు, రోగనిరోధక వ్యవస్థ, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల నుండి కూడా రక్షిస్తుంది. బొప్పాయిలో ఉండే ఎంజైమ్‌లు, ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యానికి శక్తి కేంద్రంగా పనిచేస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల కలిగే 5 అద్భుతమైన ప్రయోజనాల గురించి తెలుసుకుందాం..

## 1. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది

బొప్పాయిలో 'పపైన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ఆహారాన్ని త్వరగా, బాగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. మీరు మలబద్ధకం, గ్యాస్ లేదా అజీర్ణంతో బాధపడుతుంటే ఉదయం బొప్పాయి తినడం వల్ల ఉపశమనం పొందుతారు.

## 2. బరువు తగ్గడానికి ఉపయోగం

బొప్పాయిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. ఇది మళ్లీ మళ్లీ తినాలనే కోరికను నిరోధిస్తుంది. దీని జీర్ణ ఎంజైములు కొవ్వు విచ్ఛిన్నానికి కూడా సహాయపడతాయి.

## 3. చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది

బొప్పాయిలో విటమిన్లు ఎ, సి, ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని పోషిస్తాయి. ఉదయం దీనిని తీసుకోవడం వల్ల చర్మం లోపలి నుండి శుభ్రమవుతుంది. తద్వారా మొటిమలు, మచ్చలు, పొడిబారడం తొలగిపోతుంది.


## 4. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది

ఈ పండులో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ లభిస్తుంది. అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు తగ్గుతాయి.

## 5. క్యాన్సర్ నుండి రక్షణ

బొప్పాయిలో ఉండే లైకోపీన్, ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ఇవి క్యాన్సర్ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి.

# మళ్లీ జన్మనిచ్చారు



బిడ్డకు జన్మనివ్వడంతో తన జన్మ తరించిందని భావిస్తుంది అమ్మ. ఆ బిడ్డకు గోరంత కష్టం వచ్చినా కొండంత బాధపడిపోతుంది. చిన్నగా నసిగినా పెద్దగా ఆందోళన చెందుతుంది. అదే బిడ్డకు ప్రాణాల మీదికి వచ్చిందంటే.. అమ్మ దుఃఖం కట్టలు తెచ్చుకుంటుంది. దేవుళ్లను నిలదీస్తుంది. అవసరమైతే.. అపర సంజీవనిగా మారి ఆయువు పోస్తుంది. అలాంటి తల్లులే వీళ్లు. కిడ్నీలు విఫలమై మంచానికి పరిమితమైన తమ బిడ్డలకు తమ కిడ్నీ ప్రసాదించి పునర్జన్మనిచ్చారు. కొడిగడుతున్న వారి బతుకులకు ఊపిరులూదారు. అమ్మదనానికి అసలైన చిరునామాగా నిలిచిన షకీలా ఖాన్, రాజ్యలక్ష్మి, కల్యాణి ద్విభాష్యం, నిర్మలను జిందగీ పలకరించింది. ఆ విశేషాలే ఇవి..

బిడ్డకంటే ఏం ఎక్కువ?



నా కూతురు వసంతకు మూడేండ్ల కిందట సుస్తీ చేసింది. రోజుల వ్యవధిలోనే బాగా నీరసించి పోయింది. దవాఖానకు తీసుకెళ్లాం. వైద్యులు పరీక్షలు చేసి.. అమ్మాయి కిడ్నీలు దెబ్బతిన్నాయని చెప్పారు. ఆ మాట వినగానే కాళ్ల కింద భూకంపం వచ్చినంత పనైంది. పగవాడికి కూడా రావొద్దనుకునే కష్టం నా బిడ్డకు వచ్చిందని తల్లడిల్లిపోయాను. తనను కాపాడాలని మొక్కని దేవుళ్లు లేరు. ఆ దేవుడి మీదే భారం వేసి ఎనిమిది నెలలపాటు డయాలసిస్ చేయించాం. మా అల్లుడే దగ్గరుండి ఆమెను చూసుకున్నాడు. నా కూతురు అవస్థ చూసి నేను కుమిలిపోయేదాన్ని. కిడ్నీ మార్పిడి ఒక్కటే పరిష్కారం అని వైద్యులు చెప్పారు. దగ్గరి రక్త సంబంధీకులు కిడ్నీ దానం చేస్తే మంచిదని సూచించారు. ఆ మాట వినగానే నా కిడ్నీ ఇవ్వడానికి సిద్ధపడ్డాను. ఇంట్లోవాళ్లు కూడా నా నిర్ణయానికి మద్దతుగా నిలిచారు. శస్త్రచికిత్స చేసి నా కిడ్నీ కూతురుకు అమర్చారు. ప్రస్తుతం తన ఆరోగ్యం కుదుటపడింది. నేను కూడా బాగానే ఉన్నా. కన్నబిడ్డ ఆరోగ్యం కన్నా.. ఏ తల్లి మాత్రం ఏం కోరుకుంటుంది.

## పెండ్లికి ముందు పిడుగు

మాది హైదరాబాద్. నా కూతురు పేరు లక్ష్మీభావజ. ఆ రోజు నా బిడ్డ పుట్టినరోజు. వేడుకగా జరుపుకొంటున్నాం. అప్పటికి కొన్నాళ్ల ముందే నా కూతురు పెండ్లి నిశ్చయమైంది. ముహూర్తాలు కూడా పెట్టుకున్నాం. ఇంట్లో అంతా సందడే! అలాంటి ఆనందకర సమయంలో ఉన్నట్టుండి నా కూతురు అనారోగ్యానికి గురైంది. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లాం. వెంటనే ఐసీయూకి షిఫ్ట్ చేయాలన్నారు వైద్యులు. నాకేం పాలుపోలేదు. ఏవో కొన్ని పరీక్షలు చేశారు. కిడ్నీలు పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పగానే నా ప్రాణం పోయినంత పనైంది. 'కిడ్నీ మార్పిడి చేస్తే మీ అమ్మాయికి ఏ ఆపదా లేద'ని డాక్టర్లు చెప్పడంతో కాస్త ఊరట చెందాను. మా ఆయన కిడ్నీ ఇవ్వడానికి ముందుకువచ్చారు. అయితే అది మ్యాచ్ కాదని వైద్యులు చెప్పడంతో నా కిడ్నీ ఇవ్వడానికి సిద్ధపడ్డాను. పరీక్షల తర్వాత శస్త్రచికిత్స చేశారు. అమ్మాయి ఆస్పత్రిలో చేరిందని తెలియగానే మా కాబోయే వియ్యాలవారు కూడా మాకు అండగా నిలిచారు. మాకు భరోసా ఇచ్చారు. రెండేండ్లపాటు ఆగారు. కిడ్నీ మార్పిడి తర్వాత ఆరు నెలల్లో పూర్తిగా కోలుకున్నాం. నేను తిరుమల వెళ్లి అలిపిరి నుంచి కాలినడకన స్వామిని దర్శించుకున్నా. అరుణాచలం గిరి ప్రదక్షిణ కూడా చేశాను. ఇప్పుడు ఇద్దరికీ ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవు. మా అమ్మాయి, అల్లుడు జర్మనీలో హాయిగా ఉంటున్నారు. నా బిడ్డ సంతోషం కోసం తల్లిగా ఆ మాత్రం చేయలేనా!

కల్యాణి ద్విభాష్యం

## నీకేం కానివ్వనంది..

ఆ క్షణంలో అమ్మ లేకుంటే నా పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకుంటేనే భయంగా ఉంది. మాది గుంటూరు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నా. పీజీలో ఉంటున్నా. హాస్టల్ ఫుడ్ పడకపోవడం, బయట ఫాస్ట్‌ఫుడ్, లైఫ్‌స్టయిల్ వీటన్నిటి కారణంగా నాకు తెలియకుండానే ఆరోగ్యం క్షీణించింది. అప్పుడప్పుడు వాంతులు, విరేచనాలు అయ్యేవి. కరోనా లాక్‌డౌన్ టైమ్‌లో వైద్యులను సంప్రదించాను. పరీక్షలు చేసి కిడ్నీలు దెబ్బతిన్నాయని చెప్పారు. ఆ మాట వినగానే చాలా కుంగిపోయాను. ఇక నేను బతకను అనుకున్నాను. నైరాశ్యంలో కూరుకుపోయిన నాకు అమ్మ షకీలా ఖాన్ అండగా నిలిచింది. 'నేను ఉన్నంతవరకు నీకేం కానివ్వను' అని భరోసా ఇచ్చింది. తన కిడ్నీ ఇవ్వడానికి ముందుకొచ్చింది. నెల రోజులపాటు అమ్మకు రకరకాల పరీక్షలు చేశారు. శస్త్రచికిత్స చేసి అమ్మ కిడ్నీ నాకు అమర్చారు. జన్మ ఇచ్చినందుకే తల్లికి జీవితకాలం రుణపడాలి. అలాంటిది తన ప్రాణాలను పణంగా పెట్టి నాకు మరో జన్మ ప్రసాదించిన మా అమ్మకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలను. ఇప్పుడు నేను తీసుకుంటున్న ప్రతిశ్వాస అమ్మ మళ్లీ ప్రసాదించిందే! ఈ బతుకంతా అమ్మకే అని ఫిక్సయ్యాను.

## నా బిడ్డను కాపాడుకుంటా..

నా చిన్నకొడుకు సాయి యశేశ్‌కు పదేండ్లు ఉన్నప్పుడే కిడ్నీలు దెబ్బతిన్నాయని వైద్యులు చెప్పారు. ఆ విషయం తెలియగానే కుటుంబమంతా విషాదంలో మునిగిపోయాం. ఇంత చిన్నవయసులో డయాలసిస్ చేస్తే ఇబ్బందని చెప్పడంతో వెంటనే నా కిడ్నీని తనకు ఇచ్చాను. అప్పటినుంచి వాడి ఆరోగ్యం కుదుటపడింది. వాడి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాను. కరోనా ప్రభావం మూలాన నా కొడుకు ఆరోగ్యం క్షీణించింది. అది మళ్లీ వాడి కిడ్నీలపై ప్రభావం చూపింది. ఈసారి ఇంట్లోవాళ్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా కూడా నా కొడుకు వద్దని డయాలసిస్ చేయించుకుంటున్నాడు. నేను జన్మనిచ్చిన నా బిడ్డను కాపాడుకోవడం నా కర్తవ్యం.

# చెట్లు మాత్రమే ఆక్సిజన్ ఇస్తాయనుకోకండి..!

# అంతకు మించి ఇవి కూడా..!



ఈ భూమిపై ఆక్సిజన్ ఎలా లభిస్తుంది? ఇంకెలా? చెట్లు, అడవులవల్లే కదా అంటుంటారు చాలా మంది. కానీ అంతకు మించి ఈ వాయువును విడుదల చేసే వనరులు కూడా ఉన్నాయని మీకు తెలుసా? అవేవో కాదు, సముద్రాలు. మనం శ్వాసించే ఆక్సిజన్‌లో 80 శాతం వరకు వీటి ద్వారానే లభిస్తుందని, సముద్రాల్లోని ఫైటో ప్లాంక్టన్ వంటి సూక్ష్మజీవులే ఇందుకు ప్రధాన కారణమని నాసా, నేషనల్ ఓషనోగ్రఫిక్ అట్మాస్ఫెరిక్ అడ్మినిస్ట్రేషన్ పరిశోధనలు పేర్కొంటున్నాయి.

## వరల్డ్స్ బెస్ట్ ప్రీ వెడ్డింగ్ ఫోటో షూట్.. శివపార్వతుల పెళ్లి చూస్తున్నట్లే ఉందంటున్న నెటిజన్లు.. ఆ ఆలోచనే అద్భుతం గురూ..(వీడియో)



పరిశోధనల ప్రకారం.. సముద్రాల్లోని ఫైటోప్లాంక్టన్ సైనో బ్యాక్టీరియా , సముద్ర పాచి వంటి సూక్ష్మ జీవులు ఆక్సిజన్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ చిన్న చిన్న జీవులు సముద్ర ఉపరితలంపై తేలుతూ.. సూర్యకాంతిని ఉపయోగించుకొని ఫొటోసింథసిస్ ప్రాసెస్ ద్వారా ఆక్సిజన్ ను ప్రొడ్యూస్ చేసి, రిలీజ్ చేస్తాయి. అంతేకాదు ఇవి కార్బన్ డై ఆక్సైడ్ ను గ్రహించి, ఆక్సిజన్‌ను విడుదల చేయడం విశేషం. భూమిపై మానవులు, ఇతర జీవుల మనుగడకు ఈ ప్రక్రియ చాలా అవసరం అంటున్నారు శాస్త్రవేత్తలు.

## వధువు ఉండదు.. వరుడు ఉండడు.. పెళ్లి మాత్రం జరుగుతుంది.!

ఫైటో ప్లాంక్టన్ సూక్ష్మ జీవులు సముద్రాల్లోనే అత్యధికంగా ఉండటంవల్ల చెట్లతో పోలిస్తే ఇక్కడే ఎక్కువ మొత్తంలో ఆక్సిజన్ ఉత్పత్తి అవుతున్నట్లు పరిశోధకులు పేర్కొంటున్నారు. అమెజాన్ వంటి అడవులు ఆక్సిజన్ ఉత్పత్తిలో ముఖ్యమైనవే, అయినప్పటికీ అవి సుమారు 20% ఆక్సిజన్‌ను మాత్రమే అందిస్తాయని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. పైగా భూమిలో 71% వైశాల్యంలో సముద్రాలే విస్తరించి ఉండటం, ఫైటోప్లాంక్టన్ వంటి సూక్ష్మ జీవులకు నిలయంగా మారడం కారణంగా అడవులకంటే కూడా ఎక్కువగా (80 %) ఆక్సిజన్ ఇక్కడే ఉత్పత్తి అవుతోంది. సముద్ర ఆహార గొలుసులోనూ ఫైటోప్లాంక్టన్ సూక్ష్మ జీవులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే ఇవి ఇతర సముద్ర జీవులకు ఆహార వనరులుగా ఉపయోగపడతాయి.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com